TIMES OF VARTHA (06-01-24)ff_times of varha main (13-2).qxd 1/5/2024 6:36 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | శుక్రవారం, 05 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 182 | పేజీలు 09 | వెల : 6/-


# కాంగ్రెస్ గూటికి వైఎస్ షర్మిల


- రాహుల్ సమక్షంలో కండువా కప్పిన ఖర్గే
- కాంగ్రెస్ అతిపెద్ద సెక్యులర్ పార్టీ అన్న షర్మిల
- పార్టీ ఆదేశిస్తే..అండమాన్ వెళ్లమన్నా వెళతా
- తండ్రి వైఎస్ అడుగుజాడల్లో నడుస్తానని ప్రకటన
- రాహుల్‌ను ప్రధానిగా చూడాలన్నదే కోరిక




**న్యూఢిల్లీ,జనవరి4 :** ఎట్టకేలకు వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం ఉదయం ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీల సమక్షంలో షర్మిల కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. షర్మిల చేరికతో కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్టీపీ విలీనం అయ్యింది. ఈ కార్యక్రమంలో ఏపీ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పీసీసీ ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజు, పలువురు నేతలు పాల్గొన్నారు. కాంగ్రెస్‌లో షర్మిల చేరికతో గత కొద్దిరోజులుగా వస్తున్న వార్తలకు తెరబడింది.కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని, కాంగ్రెస్‌లో వైఎస్సార్టీపీని విలీనం చేశామని షర్మిల అన్నారు. కాంగ్రెపార్టీ ఏ బాధ్యత ఇచ్చినా నిబద్ధతో పనిచేస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి గొప్ప నేత అని అన్నారు. ఆయన ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశ లూ శ్రమించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ దేశంలోనే అతిపెద్ద సెక్యులర్ పార్టీ అని అన్నారు. అన్ని వర్గాలను కలుపుకుంటూ, అందరినీ కలుపుతూ పని చేస్తుందన్నారు. ఒక క్రిస్టియన్‌గా మణిపూర్‌లో చర్చిల కూల్చివేత తనను తీవ్రంగా బాధించిందన్నారు. సెక్యులర్ పార్టీ అధికారంలో లేకపోతే ఏం జరుగు తుందనడానికి ఇదొక నిదర్శనమని పేర్కొన్నారు. భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీపై నమ్మకాన్ని తనతో పాటు ప్రజలందరిలో పెంచిందన్నారు. తెలంగాణలో కేసీఆర్ వ్యతిరేక ఓటు చీలకూడదన్న ఉద్దేశంతో కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించి పోటీ చేయలేదని వెల్లడించారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నది తన తండ్రి వైఎస్సార్ ఆశయమని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. గతరాత్రి భర్త అనిల్‌తో కలిసి షర్మిల ఢిల్లీ చేరుకున్నారు. గురువారం ఉదయం షర్మిలతో పాటు ఏపీ కాంగ్రెస్ నేతలు, షర్మిల అనుచరులు ఏఐసీసీ కార్యాలయానికి వచ్చారు. ఇదిలావుంటే కాంగ్రెస్‌లో చేరిన షర్మిలకు ఆంధ్ర పీసీసీ పగ్గాలు అప్పగించేందుకే రాహుల్ మొగ్గు చూపుతున్నారు. ఇటీవల ఢిల్లీలో రాష్ట్ర నేతలతో జరిగిన సమావేశంలో.. ఆయన, మల్లికార్జున ఖర్గే ప్రత్యేకంగా షర్మిల ప్రస్తావన తీసుకొచ్చారు. రాష్ట్రానికి చెందిన ఇద్దరు మాజీ ఎంపీలు తప్ప ఆమె రాకను అందరూ స్వాగతించారు. పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తన అభిప్రాయాన్ని వెల్లడిస్తుండగా.. రాహుల్ జోక్యం చేసుకుని.. రాష్ట్ర కాంగ్రెస్‌లో షర్మిలకు ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనం కోసం కాంగ్రెస్ పార్టీలో పని చేస్తానని వైఎస్ షర్మిల తెలిపారు. తనకు ఏ బాధ్యత అప్పగించినా నిబద్ధతతో పని చేస్తానని ఈ సందర్భంగా షర్మిల స్పష్టం చేశారు. మిగతా 8లో..

## దేశంలో విస్తరిస్తున్న కరోనా కొత్త కేసులు

- 24 గంటల వ్యవధిలో 760 కొత్త కేసులు నమోదు



న్యూఢిల్లీ,జనవరి4: దేశంలో కరోనా వైరస్ కొత్త వేరియంట్ జేఎన్.1 కేసులు పెరుగుతూనే ఉన్నాయి. తాజాగా ఈ తరహా కేసులు 12 రాష్ట్రాలకు పాకాయి. జనవరి 3వ తేదీ వరకూ దేశంలో జేఎన్.1 కేసులు 541కి పెరిగాయి. ఈ మేరకు సంబంధిత వర్గాలు గురువారం వెల్లడించాయి. మరోవైపు దేశంలో కరోనా వైరస్ కేసులు కూడా భారీగానే పెరుగుతున్నాయి. గత 24 గంటల వ్యవధిలో 760 కొత్త కేసులు బయటపడినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. తాజా కేసులతో కలిపి దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 4,423కి చేరింది. ఇక నిన్న ఒక్కరోజే 775 మంది వైరస్ నుంచి కోలుకున్నారు. దీంతో ఇప్పటి వరకూ కోలుకున్న వారి సంఖ్య 4.44 కోట్లకు చేరింది. నిన్న ఒక్కరోజే రెండు మరణాలు నమోదయ్యారు. కేరళలో ఒకరు, కర్ణాటకలో ఒకరు మహమ్మారి కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో దేశవ్యాప్తంగా కొవిడ్ మరణాల సంఖ్య 5,33,373కి ఎగబాకింది.

## కాళేశ్వరంలో బిజెపి వాటా నిరూపించాలి

- సిబిఐ విచారణ ఎందుకు కోరడం లేదు
- అభయహస్తం దరఖాస్తుల పేరుతో టైమ్‌పాస్
- రాహుల్‌కు ప్రధాని ఛాన్స్ లేదన్న కిషన్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి4 :** కాళేశ్వరంలో బీజేపీకి వాటా ఉందని చేసిన ఆరోపణలపై మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి కాంగ్రెస్‌కు దమ్ముంటే నిరూపించాలన్నారు. లంకెబిందెలు కోసమే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారా? అని ప్రశ్నించారు. కాళేశ్వం అవినీతి విషయంలో కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం రక్షిస్తోందని ఆరోపించారు. కేసీఆర్‌కు తాను కాదు.. కాంగ్రెస్ పార్టీనే బినామీ అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బిచాణా ఎత్తివేస్తదని.. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లే అని అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం హోదాలో రేవంత్ రెడ్డి కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఎందుకు కోరటం లేదని ప్రశ్నించారు. నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తే.. కాంగ్రెస్ నేతలు అహంకారంతో తనపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారన్నారు. అప్లికేషన్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం టైమ్ పాస్ చేస్తోందని విమర్శించారు. అభయహస్తం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న దరఖాస్తులో ఏదో మతలబు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. దరఖాస్తులతో ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదనే విషయం తెలుసు.. మిగతా 8లో..

## నాడు కారు..సారు..పదహారు

- ఇప్పుడేమో తెలంగాణ సెంటిమెంట్
- బిఆర్ఎస్‌ను ఆదరిస్తే ప్రజలకు వచ్చే లాభం
- రెండు జాతీయ పార్టీలను కాదని ఓటేస్తారా?



**హైదరాబాద్,జనవరి4 :** గత పార్లమెంట్ ఎన్నికల్లో 9మందిని గెలిపించారు. సారు..కారు.. పదహారు అన్న నినాదంతో ముందుకు వెళ్లగా 9మందిని గెలిపించారు. బిజెపికి నలుగురిని, కాంగ్రెస్‌కు ముగ్గరిని, ఎంఐఎంకు ఒక్కరిని గెలిపించారు. 9మందితో గులాబీ బాస్ ఏం సాధించారు. మొక్కుబడిగా వినతిపత్రాలు ఇచ్చి మిన్నకున్నారు. కేంద్రాన్ని నిలదీసి ఒక్కటంటే ఒక్క పని చేయించలేదు. లోపాయకారి ములాఖాత్‌లు తప్ప ఒరిగిందేమీ లేదు. అలాంటి వారు మళ్లీ పార్లమెంటు ఎన్నికల్లో గెలిచి ఏం సాధిస్తారు. ప్రజలు వీరిని గెలిపించి..ఓటును దుర్వినియోగం చేసుకోవడం తప్ప చేసేదేమీ లేదు. తెలంగాణ బలం.. తెలంగాణ గళం.. తెలంగాణదళం పార్లమెంట్‌లో ఉండాలని అంటున్న కెటిఆర్.. గతాన్ని నెమరేసుకుంటే మంచిది. తెలంగాణ ప్రయోజనాల కోసం రాజీ లేకుండా కొట్లాడాలంటే..తెలంగాణ ప్రయోజనాల కోసం పేగులు తెగేదాక అవసర మైతే నిలబడాలి.. కలబడాలంటే బీఆర్ఎస్‌కి మాత్రమే అని కేటీఆర్ చెప్పడం హాస్యాస్పదం. అంతగా బలం ఉండి చేసిందేమీ లేదు. సొంత పనులు చేసుకోవడం, అధికార దర్పం వెలగబెట్టడం తప్ప మరోటి ఉండదు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో కెసిఆర్ సిఎంగా లేనందుకు ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు. నిజానికి ప్రజల సంగతి పక్కన పెడితే కెటిఆర్ , ఆయన కుటుంబ సభ్యులు మాత్రం బాధపడుతూనే ఉంటారు. తెలంగాణ అన్న పదం తీసేసి భారత రాష్ట్ర సమితి అన్న పేరును పెట్టుకున్నప్పుడే వారికి పేగుబంధం తెగింది. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు అడగాలనుకున్న కాన్సెప్ట్‌కు.. పార్టీ పేరుకు మ్యాచ్ కావడం లేదు. అసలు ఇలా అడగాల్సి వస్తుందని ఊహించి ఉంటే.. పార్టీ పేరు మార్చి ఉండేవారు కాదేమో.. ! అందుకే ఇప్పుడు మళ్లీ పార్టీని టిఆర్ఎస్‌గా మార్చాలన్న డిమాండ్ కొందరు గులాబీనేతల్లో వ్యక్తం అవుతోంది. సెంటిమెంట్లను బలంగా నమ్మే గులాబీ నేతలు దీనిపై కసరత్తు చేస్తారా అన్నది చూడాలి. భారత రాష్ట్ర సమితికి ఇప్పుడు లోక్ సభ ఎన్నికలు డూ ఆర్ డై అనే పరిస్థితిని తీసుకు వచ్చాయి. ఓసారి ఓడిపోయిన వెంటనే ఎన్నికలు ఎదుర్కోవడం ఏ పార్టీకి అయినా కష్టమే. ఇప్పటికే పరాజయం ఎదురైనందున ఇప్పుడిప్పుడే కోలుకోవడం కష్టం. బీఆర్ఎస్ లాంటి ప్రాంతీయ పార్టీకి దాదాపుగా ఇది అసాధ్యం అని చెప్పాల్సిందే. అలాంటి పరిస్థితిని ఎదుర్కొని పార్టీని మళ్లీ విజయతీరాలకు చేర్చడానికి మిగతా 9లో..

## రాహుల్ పాదయాత్ర పేరులో స్వల్ప మార్పు

### భారత్ జోడో న్యాయ యాత్రగా నామకరణం

**న్యూఢిల్లీ,జనవరి4 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేయబోయే భారత్ న్యాయ యాత్ర పేరులో స్వల్ప మార్పు జరిగింది. ఈ పాదయాత్రను భారత్ జోడో న్యాయ యాత్రగా మార్చారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ గురువారం వెల్లడించారు. అయితే, తొలిదశలో జరిగిన భారత్ జోడో యాత్ర పూర్తిగా పాదయాత్ర కాగా.. న్యాయ్ యాత్ర మాత్రం ఎక్కువగా బస్సుల్లో సాగుతుంది. అక్కడక్కడా పాదయాత్ర ఉంటుందని కాంగ్రెస్ నేతలు వెల్లడించారు. జనవరి 14న ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ లో మొదలై 66 రోజులు పాటి సాగి గుజరాత్ లోని మహత్మా గాంధీ పుట్టిన ఊరైన పోరుబందర్ వద్ద మార్చి 30న ముగుస్తుంది. 66 రోజులపాటు 15 రాష్ట్రాల్లోని 110 జిల్లాల మీదుగా దాదాపు 6,713 కిలోమీటర్ల పాటు యాత్ర కొనసాగనుంది. దాదాపు 100 లోక్‌సభ స్థానాల్లో చేపట్టే ఈ యాత్రలో అన్ని వర్గాల వారితో రాహుల్ గాంధీ మాట్లాడతారు. మణిపూర్‌లోని 4 జిల్లాలు, 2 లోక్‌సభ, 11 అసెంబ్లీలను కవర్ చేస్తుంది.నాగాలాండ్‌లో 257 కిలోమీటర్లు, 5 జిల్లాలు 2 రోజుల్లో కవర్ చేస్తారు. అస్సాంలో 833 కిలోమీటర్లు, 17 జిల్లాల్లో 8 రోజుల పాటు సాగుతుంది.

## రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నిక

- షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం

**హైదరాబాద్,జనవరి4 :** తెలంగాణలోని ఖాళీ అయిన రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నిక కోసం కేంద్ర ఎన్నికల సంఘం గురువారం షెడ్యూల్‌ను ప్రకటించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డి శాసనసభ ఎన్నికల్లో గెలుపొందడంతో ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల కమిషన్ ఉప ఎన్నికకు షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నెల 11న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు తెలిపింది. అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలుకానున్నది. 18వ తేదీతో నామినేషన్ల గడువు ముగియనున్నది. 19న నామినేషన్ల పరిశీలన, 22 వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఉంటుంది. 29న ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. ఫిబ్రవరి 1న ఫలితాలను ప్రకటించనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. తెలంగాణలోని రెండు స్థానాలతో పాటు యూపీలోని ఒక ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది.

## అయోధ్య రామాలయం పేల్చేస్తాం!

- యూపీ సీఎంయోగికి బెదిరింపులు
- బాంబు బెదిరింపులు రావడంతో యూపీలో కలకలం
- యోగి ఆదిత్యనాథ్ నివాసం వద్ద భద్రత కట్టుదిట్టం

9లో..

## ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్

- పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- రాష్ట్ర సమస్యలపై ప్రస్తావన







న్యూఢిల్లీ,జనవరి4 : ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన బిజీబిజీగా కొనసాగుతోంది. కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. అంతకుముందు కేంద్ర పట్టణ అభివృద్ధిశాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.. విభజన అంశాలు, నిధుల రాకపై చర్చించారు. అ తర్వాత కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావాత్ తోనూ రేవంత్ భేటీ అయ్యారు. పాలమూరు- రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వాలని వినతి పత్రం అందించారు.సీఎం రేవంత్‌తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జాయింట్ డైరెక్టర్ ఆమ్రపాలి ఉన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి గురువారం ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. ఉదయం 11 గంటలకు ఏఐసీసీ కార్యాలయంలో నిర్వహించిన పార్లమెం ట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్నా రు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో ఈ భేటీ జరిగింది. రాహుల్ గాంధీ చేపటనున్న భారత్ న్యాయ యాత్ర పై లోక్ సభ ఎన్నికల్లో ఎలా ముందుకెళ్లాలన్నదాని పై చర్చిం చారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు, హాజరయ్యారు. లోక్ సభ ఎన్నికల్లో పొత్తులు, పై ఎత్తుల విషయం, తెలంగాణలో ఖాళీగా ఉన్న నామినే టడ్ పోస్టుల విషయంపై చర్చించినట్లు తెలుస్తోంది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
05-01-2024



# పెండింగ్ లో ఉన్న వెల్ఫేర్ హాస్టల్స్ మెస్ బిల్లులను విడుదల చేయాలి



కలెక్టరేట్ ఏవో కు ఎస్ఎఫ్ఐ వినతి

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 5485 కోట్లా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెస్ బిల్లుల బకాయిలను విడుదల చేయాలని జిల్లా కలెక్టరేట్ ఏవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ అనిల్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ఉన్న ప్రభుత్వ వెల్ఫేర్ హాస్టల్స్ లో గత ఐదు నెలలుగా మెస్ బిల్లులు విడుదల చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టల్స్ లో సుమారుగా 50 కోట్ల నుంచి 70 కోట్ల వరకు జిల్లా వ్యాప్తంగా బకాయిలు ఉన్నాయని, వీటిని విడుదల చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న మెస్ బిల్లులు విడుదల కాకపోవడంతో ప్రభుత్వ హాస్టల్లోని వార్డెన్ ల పై భారం పడుతుందని ఆయన అన్నారు. బిల్లులు విడుదల కాకపోతే విద్యార్థులకు సరిగ్గా పౌష్టిక ఆహారం అందదని అన్నారు. గత ప్రభుత్వం ట్రెజరర్ వ్యవస్థను తొలగించి ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ సిస్టమ్ తీసుకురావడంతో మెస్ బిల్లులు సకాలంలో విడుదల కావడం లేదన్నారు. ఐఎఫ్ఎంఎస్ సిస్టం ను రద్దుచేసి ట్రెజరీ వ్యవస్థను రూపొందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాచకొండ విగ్నేష్, నగర అధ్యక్ష కార్యదర్శులు విశాల్, మహేష్, నాయకులు శైలజ, బాపూరావు, సాజన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీ రామ తీర్థక్షేత్ర ట్రస్ట్ తెలంగాణ కో కన్వీనర్ గా ధన్పాల్ సూర్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ



అయోధ్య శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ తెలంగాణకు కన్వీనర్ గా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్తను నియమించారు.ఇటీవల జరిగిన అయోధ్య పునరనిర్మాణ సమావేశంలో అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవ కమిటీ తెలంగాణ కో కన్వీనర్ గా అర్బన్ శాసన సభ్యుడు ధన్పాల్ సూర్య నారాయణను నియమించారు.ఈ మేరకు ఆయనకు అయోధ్య పున ర్నిర్మాణ కమిటీ తెలియచేసింది.తెలంగాణ కో కన్వీనర్గా నియమించడం పై పలువురు హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున అయోధ్యకు తరలించేందుకు అయన తగు చర్యలు తీసుకోనున్నారు.

# అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని ఆపివేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు కౌన్సిలర్ కాసర్ల శ్రీనివాస్ పరిది లోని స్వప్న లోక్ వెంచర్లో ముని సిపల్ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న సంఘ భవ నాన్ని ఆపివేసి, నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసు కోవాలని, ఇట్టి ముని సిపల్ ఖాళీ స్థలంలో మునిసిపల్ బోర్డ్ ఏర్పాటు చేయాలని కా మారెడ్డి మున్సిపల్ కమిషనర్ దేవేందర్కు గురువారం కౌన్సిలర్ కాసర్ల శ్రీనివాస్ పిర్యాదు చేసారు.

# అట్టహాసంగా అయోధ్య అక్షింతలు ఊరేగింపు

- భారీ సంఖ్యలో పాల్గొన్న రామ భక్తులు



టైమ్స్ ఆఫ్ వార్త చంద్రుగొండ

అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవాన్ని పునస్కరించుకొని అయోధ్య రామ మందిరానికి సంబంధించిన అక్షింతలను గురువారం చంద్రుగొండ మండల పరిధిలోని మద్దుకూరు గ్రామంలో రామభక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అక్షింతలను ఊరేగింపు నిర్వహించి గ్రామస్తులకు పంపిణీ చేశారు. గ్రామంలోని కోలాట బృందం సభ్యులు గ్రామ పురవీధుల్లో కోలాట నృత్యాలు చేస్తూ రామకీర్తనలతో ఊరేగింపు పూర్తిగా ఆధ్యాత్మికం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో మండల విశ్వహిందూ పరిషత్ సభ్యులు, రామాలయ భక్త బృందం, గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు, ఊరేగింపులో పాల్గొన్నారు.

# అభయ హస్తం కేంద్రాల పరిశీలన...

ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ మున్సిపల్ శాఖ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన అభయ హస్తం కేంద్రాలను మున్సి పల్ కమీషనర్ ఖమర్ అహ్మద్ తో కలిసి మున్సి పల్ చైర్ పర్సన్ పరి శీలించారు.గురువారం పట్టణం లోని 31,32,33,34,35,36,37,38 వార్డులలోని కేంద్రాలను సందర్శించారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అభయ హస్తం ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అంద జేస్తుందని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ శివానందం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా, మున్సిపల్ కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, పిట్ల సత్యం, ఇమ్రాన్, మేనేజర్ నరేందర్, శివకృష్ణ అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్యను వెంటనే పరిష్కరించాలి



పి వై ఎల్ నాయకుల డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను అమలు చేయడంతో పాటు నిరుద్యోగ సమస్యను సైతం పరిష్కరించాలని పివైఎల్ నాయకులు డిమాండ్ చేశారు.ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లి ఎన్.ఆర్.భవన్, నిజామాబాద్ నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనీస్,ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్లి లు మాట్లాడుతూ.,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి పథకానికి రేషన్ కార్డు జత చేయడం జరుగుతుంది కాబట్టి ముందుగా అర్హత కలిగినవారికి వెంటనే రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఉద్యోగాలు వేయాల్సిందిగా,తెలంగాణ రాష్ట్రం కొరకు అనేక యువతీ యువకులు,నిరుద్యోగులు తమ ప్రాణాలను తెగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు.కానీ ఇప్పటివరకు చాలామంది పై కేసులు ఉండటం దుర్మార్గమన్నారు. వెంటనే ఉద్యమకారులపై నిరుద్యోగులపై పెట్టిన కేసులు ఎత్తివేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రగతిశీల యువ జన సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా,సహాయ కార్యదర్శి బట్టు రవి,జిల్లా నాయకులు ఉప్పలపల్లి డి.గంగాధర్,మహేష్,మనోజ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేయాలి

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా ప్రజలు అందిస్తున్న దరఖాస్తుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. జక్రాన్పల్లి మండలం పడకల్ గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న తీరుతెన్నులను, రిజిస్టర్లలో నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. ప్రజలకు దరఖాస్తుఫారాలు అందుబాటులో ఉంచారా అని ఆరా తీశారు. దరఖాస్తులు పూరించేందుకు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లు, దరఖాస్తుల స్వీకరిస్తున్న కౌంటర్ల వద్దకు వెళ్లి అధికారులు స్వీకరించిన అప్లికేషన్లను స్వయంగా పరిశీలించారు. దరఖాస్తుదారులకు తప్పనిసరిగా రసీదు అందించాలని, ప్రజలు సమర్పించే అన్ని దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులను వెంటదివెంట రోజువారీగా ఆన్ లైన్ లో వివరాలను నమోదు చేయాలని, దరఖాస్తులను ఆయా మండలాల ఎంపిడిఓ కార్యాలయాలలో భద్రపరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివరాలను ఆన్ లైన్ లో కంప్యూటరీకరించే సమయంలో తప్పిదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత మండల స్పెషల్ ఆఫీసర్లు, నోడల్ అధికారులు ఈ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. నిర్దేశిత గడువులోపు దరఖాస్తు వివరాల నమోదు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి, నోడల్ అధికారి తిరుమల ప్రసాద్, మండల ప్రత్యేకాధికారి, తదితరులున్నారు.

# ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త నాగిరెడ్డిపేట కామారెడ్డి

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ ఈ ఆరు గ్యారంటీల పథకాల ద్వారా ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఎలాంటి అవినీతి లేకుండా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఇంకా రెండు రోజులు.ఈ కార్యక్రమం కొనసాగుతుందని,అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసు కోవాలని అన్నారు.అధికారులు ప్రజలతో సహకరించాలని తెలిపారు.ఇలాంటి మంచి పథకాలు ఏ ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకురాలేదని,ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే ఇది సాధ్యం అయిందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చెరువులో పడి యువకుడు మృతి



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామములో విషాదం చోటు చేసుకుంది. సురారం గ్రామానికి చెందిన పోచమ్మ 60 అనా రోగ్యంతో బుధవారం మృతి చెందింది. అదే గ్రామానికి చెందిన దుడ్డు రాజు 28 దహన సంస్కారాలకు వెళ్లి దహన సంస్కారాలు పూర్తి అయిన తరువాత చెరువు లోకి స్నానానికి వెళ్లి ప్రమాదవ శాత్తు చెరువులో గల్లంతైయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చెప్పట్టి మృత దేహాన్ని వెలికి తీశారు. బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కరోనా సమయంలో కఠిన నిర్ణయాల ఫలితమే నేటి అభివృద్ధి ఫలాలు

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

కరోనా సమయంలో తీసుకున్న కఠిన నిర్ణయాల ఫలితంగానే నేడు ఎల్బీనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి ఫలాల ఫలితమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు.ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని సాగర్ రింగ్ రోడ్డు వద్ద తుది దశకు చేరుకున్న స్కై ఫ్లై ఓవర్ పనులను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు తో కలిసి గురువారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ చౌరస్తాను ఫ్రీ సిగ్నల్ చౌరస్తా గా మార్చడం జరిగిందన్నారు. ఎస్ ఆర్ డి పి పనుల్లో భాగంగా సుమారు 658 కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం జరుగు తుందన్నారు.దాదాపు అన్ని ఫ్లై ఓవర్లు అండర్ పాస్ పనులు పూర్తి కావడం జరిగిందన్నారు. ఎల్బీనగర్ జంక్షన్ వద్ద కుడి ఎడమ ఫ్లై ఓవర్లు అండర్ పాసులు నాగోల్ జంక్షన్ ఫ్లై ఓవర్ కామినేని జంక్షన్ వద్ద రెండు వైపులా ఫ్లై ఓవర్లు, చింతలకుంట జంక్షన్ వద్ద అండర్ పాస్ బైరమల్ గూడా (అలేఖ్య టవర్స్) జంక్షన్ వద్ద రెండు ఫ్లైఓవర్లు నిర్మించడం జరిగిందన్నారు. ప్రస్తుతం అలేఖ్య టవర్స్ వద్ద సెకండ్ లెవెల్ నూతన స్కై ఫ్లై ఓవర్ పనులు తుది దశకు చేరు కోవడం జరిగిందన్నారు.సంక్రాంతి పండుగ వరకు పనులు పూర్తిస్థాయిలో జరుగుతాయని ఆశా భాగం వ్యక్తం చేశారు.ఈ పనులు పూర్తి అయితే ఇలాంటి ట్రాఫిక్ సమస్య ఉండదన్నారు.ఈ పనుల్లో కొన్ని ఆటంకాలు రావడం జరిగిందని అయినా కూడా తాము ఎవరికి భయ పడకుండా వారిని ప్రేమతో ఒప్పించి రోడ్డు వెడల్పు పనులు చేయడం జరి గింద న్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ఒక రోల్ మోడల్గా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యం అని అన్నారు.

# ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

అంధుల కోసం ప్రత్యేక లిపిని కనిపెట్టి విజ్ఞాన జ్యోతిని వెలిగించిన మహనీయుడు, విద్యావేత్త లూయిస్ బ్రెయిలీ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. లూయిస్ బ్రెయిలీ 215 వ జయంతి వేడుకలను గురువారం కామారెడ్డి కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంధుల దినోత్సవ వేడుకలలో కలెక్టర్ మాట్లాడుతూ ఇష్టపడి చదివి సమాజంలో



మంచి గుర్తింపును పొందాలని అన్నారు. అంధులు ఆత్మ విశ్వాసంతో విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో రాణించాలని అభిలషించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఇంకా కావలసిన సౌకర్యాలను కల్పించుటకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అంధుల కోసం ఎలక్షన్ కమిషన్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల పై బ్రెయిలీ లిపిని రాయించినట్లు తెలిపారు. లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లూయిస్ బ్రెయిలీ జన్మదిన శుభాకాంక్షల ను అంధులకు తెలిపారు. ఈ సంధర్భంగా బ్రెయిలీ లిపి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమం, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ అధికారి బావయ్య మాట్లాడుతూ.. అంధులు పట్టుదలతో ఇష్టపడి చదివి జీవితంలో స్థిరపడాలని తెలిపారు. దివ్యాంగులు భవిత కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మెప్మా పీడీ శ్రీధర్ రెడ్డి, జాతీయ అంధుల సంఘం అధ్యక్షుడు హరి సింగ్, భవిత కో ఆర్డినేటర్ శ్రీపతి, సుదర ఫౌండేషన్ ప్రతినిధి సుజాత రెడ్డి, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు పోశవ్వ, బిక్ష నాయక్, రవీందర్, దుర్గా ప్రసాద్, ఐసిడిఎస్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (06-01-24)ff_times of varha main (13-2).qxd 1/5/2024 6:36 AM Page 3



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
05-01-2024


# వికసిత్ భారత్ సంకల్పయాత్రకు విశేష స్పందన

**దేశం వికసితం కావాలంటే అందరం భాగస్వాములం కావాలి**

**కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా అవగాహన కల్పించాలి**

**వికసిద్భారత్ సంకల్ప యాత్రలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 2047 నాటికి దేశాన్ని వికసిత్ భారత్ గా అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా పనిచేద్దామని, అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు అందాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా సూచించారు. గురువారం నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వర్ని చౌరస్తా వద్ద "వికసిత్ భారత్ సంకల్పయాత్ర"ను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త ప్రారంభించారు. ఈ సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలపై వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్ ను వారు సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త మాట్లాడుతూ... నిజామాబాద్ అర్బన్ లో ఇంత పెద్ద ఎత్తున వికసిత్ భారత సంకల్పయాత్ర కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరం అన్నారు. 2047కు మన భారతదేశం వికసితం కావాలంటే మన మందరం భాగస్వాములు కావాలన్నారు. దేశంలో 140 కోట్ల జనాభా 30 కోట్ల కుటుంబాలు వికాస్ లో ఉంటే దేశం అన్ని విధాల అగ్రగామిగా ఉంటుందన్నారు. ఈ ప్రధాన లక్ష్యాన్ని అందుకోవడానికి కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అందజేస్తోందన్నారు. పుట్టిన బిడ్డల నుంచి గర్భవతులు బాలింతలకు పోషణాభియాన్, వ్యవసాయపరంగా టెక్నాలజీ ఉపయోగిస్తూ డ్రోన్ ఉపయోగించుట, రీ సర్వే కార్యక్రమాల్లో ఆధునిక టెక్నాలజీ, ఐటీ పరంగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్, యూపీఐల ద్వారా నేరుగా అర్హులకు లబ్దిని అందించడం జరుగుతుందన్నారు. పీఎం జీవన్ భీమా పథకంలో సంవత్సరానికి కేవలం 20 రూపాయలు చెల్లిస్తే ప్రమాద బీమా అందుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు తెలియని వారికి, వాటిని వినియోగించుకోకుండా ఇంకా మిగిలిపోయిన వారికి పథకాలు అందించడానికి ఒక పండుగలాగా వికసిత్ భారత సంకల్ప యాత్రను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. నిజామాబాద్ పట్టణంలో ఇంకనూ నిర్వహించనున్న వికసిత్ భారత సంకల్పయాత్ర కార్యక్రమాలలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. పిఎంజెఏవై, ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్, ఉజ్వల, జన్ ధన్ యోజన తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాలని కోరారు. అనంతరం ఆయా కేంద్ర ప్రభుత్వ పథకాలలో ఇప్పటికే లబ్ధి పొందిన వారి స్పందనను కార్యక్రమంలో తెలియజేశారు. ఇందులో భాగంగా సంక్షేమ పథకాలకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలు, గోడప్రతులు, క్యాలెండర్లను ఆవిష్కరించి ప్రజలకు పంపిణీ చేశారు. ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించారు. అనంతరం ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రచార వ్యానును జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మ నాయక్, డిస్ట్రిక్ లీడ్ బ్యాంకు మేనేజర్ యు. నాగ శ్రీనివాస రావ్, ఎన్ వైకె డిస్ట్రిక్ కోఆర్డినేటర్ శైలి బెల్లాల్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ వెంకట భార్గవ నాయుడు, కార్పొరేటర్ వెల్డింగ్ నారాయణ, సెంట్రల్ బ్యూరో కమ్యూనికేషన్ ఎఫ్ పిఏ రషీద్, ఎంటిఎస్ పోచయ్య, వివిధ శాఖల అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు, బిజెపి పార్టీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాలభైరవ స్వామి దేవాలయంలో మార్గశిర బహుళాష్టమి



టైమ్స్ ఆఫ్ వార్త రామరెడ్డి కామారెడ్డి

శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మార్గశిర బహుళాష్టమి సందర్భంగా శ్రీ కాలభైరవ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ, వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నుండి మరిసటి రోజు వరకు 24 గంటల పాటు స్వామివారికి అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మార్గశిర బహుళ అష్టమి సందర్భంగా భైరవ హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు స్వామి, రామచంద్రము, ఆలయ జూనియర్ అసిస్టెంట్ సురేందర్ పూల అలంకరణ, అన్నదాతలు విజయ్ కుమార్ హైదరాబాద్, ఎర్రం శివశంకర్ లక్ష్మి నర్సాపూర్, మారుమాల శ్రీనివాస్ శైలజ, భక్తుల యొక్క సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రజా పాలన దరఖాస్తులను అధికారులు పరిశీలించి తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

ప్రజా పాలనలో ప్రజలు అందిస్తున్న దరఖాస్తులను పరిశీలించి ఏ పథకం లబ్ది కావాలో అది పూరించేలా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. గురువారం కామారెడ్డి మునిసిపాలిటీ 13 వ వార్డులోని టేక్రియల్ లో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు సక్రమంగా దరఖాస్తులు అందజేయడంతో పాటు వాటిని సరిగా పూరించేలా అవగాహన కలిగించాలని అన్నారు. ప్రజలు కూడా ఎక్కడ ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లలోని సిబ్బంది సహకారంతో ధరఖాస్తులు నింపి రేషన్ కార్డు, ఆధార్ కార్డు జతపరచి సమర్పించాలన్నారు. గ్రామా సభలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్రమపద్ధతిలో దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశిలించి తప్పులు లేకుండా రిజిస్టర్ లో నమోదు చేయడంతో పాటు ఆన్ లైన్ లో డేటా ఎంట్రీ చేయాలని, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని మండల అధికారులను ఆదేశించారు. అందుకు సంబంధించి కంప్యూటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లను సిద్ధం చేసుకొని నిర్ధారిత సమయంలోగా డేటా నమోదు చేయాలని సూచించారు. సదాశివనగర్ మండలంలోని ఉత్తనూర్ లో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ పరిశీలించి దరఖాస్తు ఫారంలోని అన్ని వివరాలు సరిగ్గా రాశారా, ఏ పథకం లబ్ది కొరకు టిక్ మార్కు చేశారు? రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతి జతపరిచారా పరిశీలించిన మీదటే దరఖాస్తులు స్వీకరించి రసీదు అందజేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్ధార్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు ప్రకాష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రమాదవ శాత్తు మరణించిన జాకారం ప్రకాష్(30) కుటుంబ సభ్యులు గురువారం విజ్ఞప్తి చేశారు.ఈ నెల 29న మెదక్ జిల్లా రామాయంపేట్ 44జాతీయ రహదారి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని బోధన్ మండలం పంటఖుర్దు గ్రామానికి చెందిన జాకారం ప్రకాష్ అక్కడికక్కడే మృతి చెందడంతో వారి కుటుంబం శోక సంద్రంలో మునిగి పోయింది. గ్రామంలో ఏ ఉపాధి లేక రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో కూలీ పని చేసుకుంటే తమ కుటుంబం గడుస్తుందని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలను దరఖాస్తు చేసుకునేందుకు హైదరాబాద్ నగరం నుండి సొంత గ్రామానికి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగి మరణించడం జరిగిందని వారు పేర్కొన్నారు. మృతునికి భార్య, 3సంవత్సరాల కూతురు ఉన్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం స్పందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు,కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## మధుమలాంఛ జూనియర్ కళాశాలకు స్థలం కేటాయించి భవనం నిర్మించాలి

**ఏబీవీపీ నాయకులు..**



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ప్రభుత్వ మధుమాలాంచ జూనియర్ కళాశాలకు స్థలం కేటాయించి నూతన భవన నిర్మాణం చేపట్టాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బోధన్ పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ చేపట్టి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గతంలో ప్రభుత్వ మధుమలాంఛ జూనియర్ కళాశాల బెల్లాల్ గ్రామంలో ఉండేదని దాన్ని బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో గల మున్సిపల్ కాంప్లెక్స్ లోకి తరలించడం జరిగిందని, ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోకి మార్చారని అక్కడ విద్యార్థులకు సౌకర్యాల కొరత వుందని వెంటనే స్థలం కేటాయించి నూతన భవనం నిర్మాణం చేపట్టాలని ఆర్డీవో కార్యాలయంలో అధికారిణి మమత కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి మొగులాజీ, జోనల్ ఇంచార్జీ ప్రవీణ, అదుసింగ్, థానసింగ్, నాగరాజు, ధన్ రాజ్, రవింధర్, భరత్ తదితరులు ఉన్నారు.

## స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్డీవో రాజాగౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో గల అయ్యప్ప స్వామి ఆలయంలో గురువారం బోధన్ ఆర్డీవో రాజగౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు ఆర్డీవో రాజాగౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీవో కార్యాలయ పాలనాధికారి విఠల్, అయ్యప్ప స్వాములు, భక్తులు, మహిళలు ఉన్నారు.

## హెచ్.ఐ.వి. వ్యాధిపై అవగాహన....



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం బోధన్ బస్టాండ్ ప్రాంగ ణంలో హెచ్.ఐ.వి.వ్యాధిపై కళాజాత కళాకారుల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వ హించారు.ప్రజలు ఎలాంటి బయాందోళనకు గురి ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని జిల్లా హాస్పిటల్ ఐసిటిసి కౌన్సిలర్ రాజన్న సూచించారు.ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ స భ్యులు సావిత్రి, సంపూర్ణ సురక్ష కేంద్రం స్రవంతి,జనం పాట డప్పు సంతోష్,గోపాల్ పాల్గొన్నారు.

## డిఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలి

**2003 ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మంత్రికి వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యా విభాగం





2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేష్ కు పోరాట సమితి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ అధికార అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఐటి శాఖ మంత్రి, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేష్ ను కలిసి కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా డిఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని వినతిలో కోరారు. దీనికి వారు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారని ప్రతినిధులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న తొలి మెట్టు, ఉన్నతి కార్యక్రమాలను రద్దు చేయాలని, జీవో 317 ద్వారా బదిలీ అయిన ఉ పాధ్యాయులకు న్యాయం చేయాలని, బదిలీ అయి రిలీవ్ కాని ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేయాలని, పదోన్నతులలో టెట్ మినహాయింపు ఇవ్వాలని, లేదా ఆరు సంవత్సరాల్లో పాస్ అయ్యే విధంగా అవకాశం ఇవ్వాలని, ఎస్ఈఆర్టిని ప్రక్షాళన చేయాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని కోరారు. ఈ కార్యక్రమంలో 2003 డిఎస్సీ పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మడవేడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సంతోష్ కుమార్, కోశాధికారి జి. వేణుగోపాల్, యు. విజయ్ కుమార్, కె. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య అక్షింతలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయోధ్యలో పూజిత ఇంటి ఇంటి అక్షింతల కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాదు అర్బన్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి అయోధ్య అక్షింతలు అందచేస్తున్నామని అన్నారు. అందులో భాగంగా నిజామాబాద్ నగరంలోని 34వ డివిజన్ లో అందచేస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఈ నెల 22వ తేదీన ప్రతి ఇంటిలో దీపావళి జరుపుకొని దీపాలు వెలిగించి పూజ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రోషన్ లాల్ బోర, పవన్ ముందడ, బంటు ప్రవీణ్, సురేష్, భాగ్యలక్ష్మి, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

## వికలాంగునికి ట్రై సైకిల్ అందజేసిన విన్నర్ వీల్ క్లబ్




టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నిస్సహాయుడైన ఓ వికలాంగునికి ట్రై సైకిల్ అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. జిల్లా కేంద్రంలోని హమాల్వాడిలో ఉంటున్న మంటూ అనే ఓ వికలాంగుడు నిస్సహాయ స్థితిలో ఉన్న పరిస్థితిని గుర్తించిన పలువురు ఇన్నర్ వీల్ క్లబ్ బాధ్యులకు తెలియజేశారు. దీంతో వెంటనే స్పందించిన క్లబ్ సభ్యులు సుమారు 12 వేల రూపాయలు ఖర్చును వెచ్చించి ఆయనకు ట్రై సైకిల్ ను అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సుజాత పాండు, సులోచన రాణి మాట్లాడుతూ.. ఒక చోటు నుంచి ఇంకో చోటికి వెళ్లలేని పరిస్థితి అధిగమించేందుకు ఈ సైకిల్ ద్వారా సాధ్యమవుతుందన్నారు. ఒకరిపై ఆధారపడకుండా తోచిన అంత మటుకు ఉపాధి కోసం కృషి చేయాలన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేస్తున్న ఈ సహాయ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇలాంటి నిస్సహాయుల కోసం ఇన్నర్ వీల్ క్లబ్ తమ వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ఓ వైశాలి సుబేదార్, మాజీ అధ్యక్షురాలు సాక్షి బన్సల్, కోశాధికారి ఎండల రజిని తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (06-01-24)ff_times of varha main (13-2).qxd 1/5/2024 6:36 AM Page 4



# సమాజానికి తోడ్పాటును అందించాలనే తపనతో ముందుకు సాగాలి

**రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ ఉద్బోధ**

**విద్యా వైద్య రంగాలపై లాభాపేక్ష లేకుండా సేవా దృక్పథంతో చూడాలి**

**ఆరోగ్యశ్రీ పథకాన్ని బలోపేతం చేస్తామని వెల్లడి**

**జక్రాన్పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూతన భవనానికి ప్రారంభోత్సవం చేసిన మంత్రి**

**పాల్గొన్న జెడ్పి చైర్మెన్, ఎమ్మెల్యేలు, కలెక్టర్**

**దాతలకు ఘన సన్మానం**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

సమాజానికి ఎంతో కొంత తోడ్పాటును అందించాలనే తపన ప్రతి ఒక్కరిలో ఉండాలని, ఆ దిశగా ముందుకు సాగినప్పుడే అన్ని విధాలుగా అభివృద్ధి చెందిన సమాజం ఆవిష్కృతం అవుతుందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి సి. దామోదర రాజనర్సింహ ఉద్బోధించారు. నిజామాబాద్ జిల్లా జక్రాన్పల్లి మండల కేంద్రంలో మన ఊరు - మన బడి కార్యక్రమం కింద రూ. 62.77 లక్షల ప్రభుత్వ నిధులతో పాటు దాతలు పెద్ద ఎత్తున సమకూర్చిన విరాళాలను వెచ్చిస్తూ అన్ని సదుపాయాలతో అధునాతన హంగులను సమకూరుస్తూ నూతనంగా నిర్మించిన ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవన సముదాయాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ గురువారం అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. సరస్వతి మాత విగ్రహానికి పూజలు చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్రావు, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి తదితరులు ఈ సంరంభంలో భాగస్వాములయ్యారు. పాఠశాల నిర్మాణానికి సింహభాగం విరాళాలను అందించి తన దాతృత్వాన్ని చాటుకున్న పైపుల రాజిరెడ్డి, అతని కుటుంబ సభ్యులతో పాటు ఇతర దాతలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. దాతృత్వానికి ప్రత్యక్ష నిదర్శనం రాజిరెడ్డి.. మంత్రి ప్రశంసలు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.., దాతృత్వం అంటే ఎలా ఉండాలనడానికి పైపుల రాజిరెడ్డి ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు తమ సొంత ఊరికి, సమాజానికి తోడ్పాటును అందించాలని సూచించారు. ఇతర వాటితో పోలిస్తే సమాజంలో విద్య, వైద్యం ఎంతో కీలకమైనవని, ఈ రెండు రంగాలను పటిష్టపర్చాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఇందులో భాగంగానే సామాన్య ప్రజలకు ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తున్న ఆరోగ్యశ్రీ సేవలను మరింత బలోపేతం చేస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. అదేవిధంగా అందరికి నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యను అందుబాటులోకి తేవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల ఆయా వర్గాల వారిలో నెలకొని ఉన్న చులకన భావం దూరం కావాలన్నారు. ప్రజాప్రతినిధులందరూ ప్రభుత్వ బడుల గురించి తప్పనిసరిగా ఆలోచన చేస్తూ, వాటి అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం అంకితభావంతో కృషి చేయాలని, దీనిని నిరంతర ప్రక్రియగా భావించాలని పిలుపునిచ్చారు. సమాజానికి, ప్రపంచ మానవాళికి ఉపయోగపడే విద్య, వైద్య రంగాలను లాభాపేక్షతో కాకుండా సేవా దృక్పథంతో చూడాలని హితవు పలికారు. ఒక వ్యక్తి సంపూర్ణంగా ఎదగాలంటే విద్యతో పాటు మంచి సంస్కారం, సామాజిక బాధ్యతను గుర్తెరిగి మెలగడం ఎంతో అవసరమని అన్నారు. అలాంటప్పుడే ఆలోచనల్లో మార్పు వచ్చి సమాజానికి సాయపడాలనే తపన పెరుగుతుందన్నారు. జిల్లా యంత్రాంగం తరపున రాజిరెడ్డికి కృతజ్ఞతలు.. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.., విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు దాత రాజిరెడ్డి పెద్ద ఎత్తున తోడ్పాటును అందించడం అభినందనీయమని జిల్లా యంత్రాంగం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థలకు సహకారం అందిస్తే ఏ విధమైన అద్భుత ఫలితాలు సిద్ధిస్తాయనడానికి జక్రాన్పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవన నిర్మాణమే ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు. మనం ఎంత ఎత్తుకు ఎదిగినా, మన మూలాలను మర్చిపోకుండా స్వస్థలానికి తమ శక్తి మేరకు సహకారం అందించాలని సూచించారు. దాతలు అందించిన తోడ్పాటుతో అన్ని వసతులు అందుబాటులోకి వచ్చాయని, వీటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చదువులో బాగా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ సూచించారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ.., నియోజకవర్గంలోని ప్రతి మండలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అందరికీ ఆదర్శంగా నిలిచేలా ప్రభుత్వ పాఠశాలలను నిర్మించాలనే సంకల్పంతో ముందుకెళుతున్నామని తెలిపారు. కాగా డిచ్పల్లిలో మాతా, శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని, ఇందల్వాయిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరగా మంత్రి దామోదర రాజనర్సింహ్ సానుకూలంగా స్పందించారు. అంతకుముందు జక్రాన్పల్లి శివారులోని దేవునితండాలో గల శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో నిజామాబాద్, ఆర్మూర్ ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, వినోద్ కుమార్, డీఈఓ దుర్గాప్రసాద్, ఎంపిపి విమల, జెడ్పిటీసి తనూజ రెడ్డి, సర్పంచ్ చంద్రకళ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా కాంగ్రెస్ నేతలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండలంలోని అందుగుల పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త రామంచ రాములు అనారోగ్యంతో మరణించగా, ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నేతలు అండగా నిలిచి, పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కదారి జీవన్ కుమార్ 5000 రూపాయలు, ఇతర నాయకులు కొండపర్తి సందీప్, కాల్వ కుమార్, ఎండీ నాసర్, అంకం రాజకుమార్ లు కలిసి మరో ఐదు వేల రూపాయలు అందించగా, ఈ మొత్తాన్ని గురువారం రాములు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పార్టీ కార్యకర్తలను ఆదుకుంటుందని, రామంచ రాములు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ప్రజాపాలనకు జిల్లాలో 3,30,414 దరఖాస్తులు

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామసభల్లో ఆరవ రోజు 61,691 దరఖాస్తులు స్వీ కరించడం జరిగిందని నేటి వరకు జిల్లాలో 3,30,414 దర ఖాస్తులు స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రోజు గురువారం గ్రామపంచాయితీ స్థాయిలో 65 గ్రామ సభలు మున్సిపాలిటీ స్థాయిలో 15 గ్రామసభలు నిర్వహించడం జరిగిందన్నారు.

## బెజుగం చెరువు తండా ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



నాగిరెడ్డిపేట మండలం బెజుగం చెరువు తండా గ్రామంలో గురువారం ప్రజా పాలన కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఆరు గ్యారంటీల పథకం ద్వారా ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఎలాంటి అవినీతి లేకుండా ప్రతి ఒక్కరికి లబ్ధి అందుతుందని తెలిపారు. ఇంకా రెండు రోజులు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అధికారులు ప్రజలకు సహకరించాలని తెలిపారు. ఇలాంటి మంచి పథకాలు ఏ ప్రభుత్వం తీసుకురాలేదని ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వంతో సాధ్యం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలి.ఏ.ఓ



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి చౌరస్తాలోనీ విత్తనాలు, పురుగు మందుల దుకాణాలను గురువారం సదాశివనగర్ వ్యవసాయ అధికారి ప్రజాపతి తనిఖీ చేశారు. ఈసందర్భంగా దుకాన దారులు స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్ అప్ టు డేట్ ఉండాలని కొనుగోలు చేసిన రైతులకు తప్పకుండా రసీదు ఇవ్వాలని, ప్రింట్ ధర కన్న ఎక్కువగా అమ్మకూడదని తెలిపారు. అనంతపురం రిజిస్ట్రార్ లను తనిఖీ చేసిన ట్లు తెలిపారు

## పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేశారు. మన ఊరు-మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులు పరిశీలించారు. టాయిలెట్ బ్లాకుల మిగులు పనులు వెంటనే పూర్తి చేసి, అందుబాటులోకి తేవాలన్నారు. ఆర్ఎంఎస్ఏ క్రింద చేపట్టిన డైనింగ్ హాల్, తరగతి గదుల నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణం పూర్తి కానందుకు కారణాలు అడిగి తెలుసుకున్నారు. మిగులు పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జెడ్పి సిఇఓ వింజం అప్పారావు, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె. శ్రీరామ్, ఎంపిడివో రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివ కుమారి, అధికారులు తదితరులు ఉన్నారు.

## సీత మహాలక్ష్మి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ సంతాపం



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ఖమ్మం నగరం మామిళ్లగూడెం కు చెందిన కప్పగంతు సీతమహా లక్ష్మి(82) మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. గురువారం వారి నివాసంలో ఉంచిన ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుమారులు రామకృష్ణ, వేణుగోపాల్ ఇతర కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. సీతామహాలక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. నివాళులు అర్పించిన వారిలో స్తంబాద్రి లక్ష్మి నరసింహ స్వామి(గుట్ట) ఆలయ కమిటీ చైర్మన్ గోలి చిన్నా, గోలి అనూప్ తదితరులు ఉన్నారు.

## ఎస్ఎస్ఎల్ డిగ్రీ కళాశాలపై తెలంగాణ విశ్వవిద్యాలయం అధికారికి వినతి పత్రం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త ౹ బాన్సువాడ:

బాన్సువాడ మండలం సోమేశ్వరంలో గల ఎస్ఎస్ఎల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల నుండి పరీక్ష ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారు. విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేవు, విద్యార్థులకు పరిశోధనలకు కావాల్సిన ఒక సైన్స్ ల్యాబ్ కూడా లేదు, కేవలం బోర్డులు మాత్రమే ఉన్నాయి. అధ్యాపకులు ఉండరు, కొద్ది మందిలెక్చరర్లు మాత్రమే వస్తారు. అది కూడా నెలకు ఒకసారి మాత్రమే. ఈ డిగ్రీ కళాశాల యూనివర్సిటీ నిబంధనలు ఒకటి పాటించకుండా కొనసాగిస్తున్నారు. అందుకని ఈ డిగ్రీ కాలేజీ గుర్తింపును రద్దు చేసి, ఇక్కడ విద్యార్థులను పక్కనే ఉన్న ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు తరలించాలని అధికారులకు లిఖితపూర్వకంగా విన్నపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు గడ్డమీది ప్రవీణ్ గౌడ్, నాయకులు రాఘవ, తదితరులు, పాల్గొన్నారు.

## చెరువులో పడి యువకుడు గల్లంతు

టైమ్స్ ఆఫ్ వార్త తూప్రాన్ మెదక్



మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని పెద్ద చెరువులో రావెల్లి గ్రామానికి చెందిన చాకలి లక్ష్మణ్ వయసు 25 చెరువులో మరో ముగ్గురు స్నేహితులు శ్రీకాంత్, కరుణాకర్, నవీన్ లతో కలిసి బతుకమ్మ ఘాట్ వద్ద ఉన్న పర్యాటక బోటులో ఎక్కేందుకు ప్రయత్నించి నీటిలో పడిపోయాడు. ప్రస్తుతం గజ ఈత గాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.

## వై ఎస్ షర్మిలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిన

**కామారెడ్డి వైఎస్ఆర్ టీపి పార్టీ ఇంచార్జి నీలం రమేష్**



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల గురువారం న్యూ ఢిల్లీ లో కాంగ్రెస్ పార్టీ లో చేరిన విషయం తెలిసిందే, కాగా ఆమె ప్రధాన అనుచరుడు కామారెడ్డి నియోజక వర్గ వైఎస్ఆర్ టీ పి పార్టీ ఇంచార్జి నీలం రమేష్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తమ అధినేత వైఎస్ నిర్ణయానికి కట్టు బడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు నీలం రమేష్ ప్రకటించారు.

## తెలంగాణ రాష్ట్ర గురుకులాల స్టూడెంట్ కౌన్సిలింగ్ సెల్ రాష్ట్ర ఫీల్డ్ ఆఫీసర్ గా రేపని భాస్కర్

టైమ్స్ ఆఫ్ వార్త ౹ బాన్సువాడ:



తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న గురుకులం విద్య వ్యవస్థలో ఇప్పటికే అనేక అద్భుత సదు పాయాలతో నాణ్యమైన విద్యను అందిస్తున్న విషయం తెలిసిందే. నేడు మరో కీలక విధనని తీసుకు వచ్చింది కొన్ని సందర్భాలో విద్యార్థులు చిన్న చిన్న సమస్యలకే తమ ఆత్మస్థైర్యం కోల్పోయి బంగారు భవిష్యత్ కు పునాదులు వేయ వలసిన సమయంలో క్షణిక కవేశంలో ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు అక్కడక్కడ వేలుగు చుపుతున్నయి. ఇలాంటి సంఘటనలు పునరవృతం కాకుండా అనేక చర్యలు తిస్కోవడనికి సాంఘిక సంక్షేమ కురుకులల కార్యదర్శి నవీన్ నికోలస్ ( ఐఏఎస్ ) ఒక విభాగాన్ని ఏర్పాటు చేశారు. దినికి ఫీల్డ్ ఆఫీసర్ గా రేపని భాస్కర్ ను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యాలయం కేంద్రంగా పనిచేస్తుంది.

## జిల్లా కు సమాచార శాఖ ఏ.డి ఆఫీస్ మంజూరు

**టియుడబ్ల్యూజె (ఐజెయు) హర్షం**

**మంత్రి పొంగులేటి కి కృతజ్ఞతలు**

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లా కు సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ కార్యాలయాన్ని మంజూరు చేసింది. రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రతినిధులు గురువారం సాయంత్రం హైదరాబాదులోకలిసారు. ఐజెయు జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, జాతీయ కార్యదర్శి వై. నరేంద్రరెడ్డి, టియుడబ్ల్యూజె రాష్ట్ర నాయకులు విరావత్ అలీ, కె.రాంనారాయణ తదితరులు సమాచార శాఖ మంత్రి పొంగులేటిని కలిసిన సందర్భంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. రెండు రోజుల క్రితం ఖమ్మంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని టి యు డబ్ల్యూ జే ఐజేయు జిల్లా నేతలు చేసిన విజ్ఞప్తికి స్పందించిన పొంగులేటి పక్షం రోజులో ఏ.డీ కార్యాలయం మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చిన మూడు రోజులకే కార్యరూపంలోకి తీసుకొచ్చారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఖమ్మం జిల్లా కేంద్రంగా ఏ.డి కార్యాలయం ఉండేది .తెలంగాణ విభజన తర్వాత కొత్త జిల్లాల ఏర్పాటుతో ఖమ్మం ఏ.డి కార్యాలయం సూర్యాపేట జిల్లాకు తరలి వెళ్ళిన విషయం తెలిసిందే. ఏ.డి ఆఫీస్ మంజూరుతో జిల్లా కు అదనంగా రెండు ఏపీఆర్ఓ పోస్టులు, మూడు పబ్లిసిటీ అసిస్టెంట్ పోస్టులు, ఒక సీనియర్ అసిస్టెంట్, ఒక టైపిస్టు, ఒక రికార్డు అసిస్టెంట్ పోస్టులు రానున్నాయి ఖమ్మంకు ఏ.డి కార్యాలయం మంజూరి పట్ల టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మంజిల్లా శాఖ హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపింది. కృతజ్ఞతలు తెలిపిన వారిలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని కృష్ణమురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, ఖదీర్, టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకు సైదులు, నగర అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. సమాచార శాఖ పురోభివృద్ధికి మరింత సహకారం అందించాలని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూజె (ఐజెయు) కోరింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
05-01-2024


# అభయ హస్తం ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ది

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

అభయ హస్తం క్రింద ఆరు గ్యారెంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం నగరంలోని 49వ డివిజన్ రామాలయం వద్ద నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇది ప్రజా ప్రభుత్వమని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం క్రింద ఐదు గ్యారెంటీలకు దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించేందుకు జిల్లా, మండల యంత్రాంగం మొత్తం ప్రజల మధ్యకే వచ్చిందని అన్నారు. 28 డిసెంబర్ నుండి జనవరి 6 వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో, వార్డుల్లో ప్రజాపాలన సభలు నిర్వహించి, దరఖాస్తుల స్వీకరణ



చేస్తామని, ప్రజాపాలన సభ రోజున వీలుకాని వారు ఎటువంటి ఆందోళన చెందవద్దని, తమ దరఖాస్తును జనవరి 6 లోపు తమ తమ గ్రామపంచాయితి కార్యాలయాలు, వార్డు కార్యాలయాల్లో అధికారులకు అందజేయాలని మంత్రి అన్నారు. ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే అందించి, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో, గుర్తించబడిన కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్య చికిత్స కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద 5 లక్షల పరిమితిని, పది లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. మిగతా పథకాలు అమలు చేయడానికి మీరు ఎక్కడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఇంటింటికి వస్తాయని,ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరుతుందని,అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. తెలంగాణ సంపద అట్టడుగు వర్గాలకు అందించేందుకు ప్రజాపాలన చేపట్టడం జరిగిందని, ప్రభుత్వ ఫలాలు అందరికి అందుతాయని అన్నారు. ఈ సందర్భంగా దరఖాస్తు సమర్పణకు వచ్చిన ప్రజలతో, ఏ ఏ పథకాల కొరకు దరఖాస్తు చేసింది అడిగి,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పథకాల అమలు చేస్తుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, పట్టణ ఏసీపీ హరికృష్ణ,స్థానిక కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ కమర్తపు మురళి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని ప్రజా పాలనకు అశేషంగా హాజరవుతున్న ప్రజలు




టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండలంలోనిపొద్దుటూరు, నాగలిగొండ, పాతర్లపాడు, గాంధీనగర్,ప్రజా పాలన లో 6 గ్యారంటీల పథకానికి దరఖాస్తులు ఇవ్వడానికి ముమ్మరంగా గ్రామస్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, తహసిల్దార్ ఏ రమేష్, ఎంపీడీవో శ్రీనివాస్ రావు,ఎంపీ ఓ మల్లెల రవీందర్ ప్రసాద్,మండల అధికారులు ఆయా గ్రామ సర్పంచులు ,ఎంపీటీసీ బొర్రా ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్,ఇతర కాంగ్రెస్ నేతలు,గ్రామ ప్రజలు హాజరయ్యారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తాం



**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ప్రజా పాలన కార్యక్రమం ద్వారా వచ్చే దరఖాస్తులను పరిశీలించి నిర్దేశిత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఖమ్మం నగరంలో 46వ డివిజన్ జూబ్లీ క్లబ్, ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్, ఏదులాపురం లలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రభుత్వ గ్యారంటీలతో పాటు,ఇతర సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా యంత్రాంగం పరిధిలో ఉన్న సమస్యలు అన్నిటినీ పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు.ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు.ప్రభుత్వ గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు.గ్యారంటీ పథకాలతో పాటు ఏ ఇతర అంశంపై ప్రజలు అధికంగా దరఖాస్తు సమర్పిస్తున్నారనే అంశాన్ని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.రేషన్ కార్డుల కోసం అధికంగా దరఖాస్తులు వస్తున్నాయని తెలుసుకున్న కలెక్టర్,రేషన్ కార్డుల నిమిత్తం వచ్చే దరఖాస్తులనూ స్వీకరించాలన్నారు. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చి సమర్పించే ప్రతి దరఖాస్తును తీసుకోవాలన్నారు. దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని తెలిపారు. దరఖాస్తులను బల్క్ గా తీసుకోకూడదని ఆయన అధికారులకు సూచించారు.కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ ల ద్వారా సందేహాల నివృత్తి చేసుకోవాలన్నారు.దరఖాస్తు పూరించడంపై ప్రజలకు ఈ సందర్భంగా కలెక్టర్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ,ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జెడ్పి సిఇఓ అప్పారావు,జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె.శ్రీరామ్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ,ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి,46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి, ఖమ్మం రూరల్ ఎంపిడివో రవీందర్ రెడ్డి, తహసీల్దార్ రామకృష్ణ,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకానికి కిరాయి ఇంట్లో ఉన్న వారు కూడా అర్హులే

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గృహజ్యోతి స్కీం క్రింద దరఖాస్తులను గృహ వినియోగదారుల నుంచి స్వీకరించడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. గృహజ్యోతి పథకానికి కిరాయి ఇంట్లో ఉన్న వారు కూడా అర్హులేనని ఆయన అన్నారు. కిరాయి ఇంట్లో ఉంటున్న వారు, తాము కిరాయి ఉంటున్న ఇంటి కరంట్ మీటర్ సర్వీస్ నెంబర్, ఇంటి యజమాని పేరున ఉన్నాగాని దరఖాస్తుల్లో పొందుపర్చాలని ఆయన తెలిపారు. ఇందుకు గాను దరఖాస్తునందు గల గృహజ్యోతి కాలమ్ క్రింద విద్యుత్ మీటర్ 8 అంకెల యుఎస్ సి సర్వీస్ నంబర్ ను, నెలసరి విద్యుత్ వినియోగాన్ని తెలియచేయాలన్నారు. గృహజ్యోతి పథకానికి సంబంధించి, ఎటువంటి సందేహాలున్న ప్రజాపాలన కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ నందు గల విద్యుత్ శాఖ సిబ్బందిని సంప్రదించాలని, కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అక్రమంగా పట్టా భూమిని ఆక్రమించి చంపుతామంటున్న మాటేటి నాగేశ్వరావు, యర్రా గోపీలు

**విలేకరుల సమావేశంలో బాధితుడు పద్మం వెంకటేశ్వర్లు**

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

పట్టా పాస్ బుక్ కలిగిన ఎకరం 13 కుంటల భూమిలో 9 కుంటల భూమిని అక్రమంగా ఆక్రమించుకొని పెద్దల సమక్షంలో అడిగితే చంపుతానని బెదిరిస్తున్న మాటేటి నాగేశ్వరరావు, యర్రా గోపీలపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఖమ్మం శ్రీనివాసనగర్ కు చెందిన పద్మం వెంకటేశ్వర్లు అభ్యర్దించారు. గురువారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఖమ్మం అర్బన్ మండలం, దంస్లాపురం రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ : 32/అ లో ఎకరం భూమి, సర్వే నెంబర్ : 32/ఇ/1లో 13కుంటలు భూమి మొత్తం కలిపి ఎకరం 13కుంటల వ్యవసాయ భూమిని యర్రా శైలజ, భర్త యర్రా గోపి



వద్ద నుండి నా భార్య పద్మం రమాదేవి పేరు మీద కొనుగోలు చేసి 6526/2015లో రిజిస్ట్రేషన్ చేయించు కున్నామని తెలిపారు. భూమికి సం బంధించిన అన్ని డాక్యుమెంట్లు తన వద్దనే ఉన్నాయ న్నారు. నా చిన్న కుమార్తె వివాహము నిమిత్తం సదురు భూమిని విక్రయించదలసి సర్వే చేయించగా సదరు భూమి ఎకరం 13 కుంటలకు గానూ ఎకరం 4 కుంటల భూమి మాత్రమే ఉన్నదని సర్వేయర్ రిపోర్టు ఇవ్వడం జరిగిందన్నారు. మిగతా 9 కుంటల భూమి కార్పొరేటర్ మాటేటి అరుణ భర్త, మాటేటి నాగేశ్వరరావు ఆక్రమణంలో ఉందని తెలిపారు. పెద్ద మనుషుల సమక్షంలో అడిగితే యర్రా గోపి ప్రోద్భలంతో మాటేటి నాగేశ్వరరావు చంపుతానని బెదిరిస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ లకు కూడా ఫిర్యాదు చేశానని, సదరు భూపత్రాలు పరిశీలించి, సర్వే నిర్వహించి, తమ భూమిని తమకు అప్పగించి, చంపుతానని బెదిరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు పద్మం వెంకటేశ్వర్లు వేడుకున్నాడు.

# యల్‌ఒసి ద్వారా లక్ష యాభై వేల రూపాయల చెక్కు అందజేసిన మంత్రి తుమ్మల



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

కిడ్నీ,మరియు లివర్ వ్యాధితో బాధపడుతు హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న తిరమలాయపాలెం దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన దేరంగుల పద్మకు సంబందించిన బంధువులు రాష్ట్ర వ్యవసాయ, చేనేత, మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని సంప్రదించగా సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి యల్ ఒ సి ద్వారా ఒక లక్షా యాభై వేల రూపాయలు మంజూరు చేయించి అట్టి చెక్కును బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కమర్తపు మురళి, చావా నారాయణరావు, రావూరి సైదుబాబు, మందడపు మనోహర్ పాల్గొన్నారు.

# పేపర్ కప్పుతో క్యాన్సర్ రోగాలు.. సైంటిస్టుల వెల్లడి

.టైమ్స్ ఆఫ్ వార్త ి బాన్సువాడ:

లండన్లో జరిగిన అంతర్జాతీయ క్యాన్సర్ సెమినార్లో నూటికి నూరు మంది సైంటిస్ట్ లు చెప్పిన నిజమిది. ఇండియాలో చదువుకున్న వాళ్లు కూడా కాగితం కప్పులల్లో టీలు, కూల్ డ్రింక్ లు తాగుతూ క్యాన్సర్ ని కొనుక్కుంటున్నారు.గవర్నమెంట్ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు అని బాధపడ్డారు. ఎయిడ్స్ నివారణ కోసం కండోమ్ లు పంచిన ప్రభుత్వం, క్యాన్సర్ నివారణచేసేందుకు గవర్నమెంట్ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు అని బాధపడ్డారు.మీరు ఎప్పుడైనా కాగితం తయారు చేసే ఫ్యాక్టరీ కి వెళ్ళరా? ఒకసారి వెళ్లి చూడండి. జీవితంలో మీరు కాగితం కప్పులో టి తాగరు. కాగితం తయారు చేయడానికి మురికి కాలువలో ప్రవహించే నీళు ృ వాడతారు.అని తెలుసా?వాటర్ ట్యాంక్ నాచుతో, కంపు వాసనతో ఉంటుంది. దాని నిండా పురుగులే. చనిపోయిన ఎముకలు తేలుతాయి. రా మేటిరియల్ని కుల్లబెడతారు. కాళ్ళతో తొక్కి మెత్తగా చేస్తారు. దాదాపు 15 రకాల కెమికల్స్ వాడుతారు. అందులో ఆసిడ్ లాంటి విషపూరిత కెమికల్స్ ఎక్కువగా యుంటాయి.కాగితం కప్పు మెత్తబడుకుండా, ప్లాస్టిక్ తో చేసిన ఫెవికాల్ లాంటి కెమికల్ గమ్ కూడా వాడతారు . వేడి టీ కాగితం కప్పులో వేయగానే వచ్చి టీలో కలుస్తాయి. మనం అలాగే తాగిస్తున్నాం క్యాన్సర్ని కొని తెచ్చుకుంటున్నాను. ఆలోచించండి ఆరోగ్యమా లేక క్యాన్సర్ తెచ్చుకోవడమా అది మన చేతిలో ఉంది. పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్య రక్షణ కూడా అవసరం. అందుకని ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కామారెడ్డి జిల్లా పర్యావరణ ప్రముఖ కులకర్ణి భాను దాస్ రావు కోరుతున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రేకుర్తి కంటి ఆస్పత్రి,గర్మిళ్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాలలోని నారాయణ ఉన్నత పాఠశాలలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మోదుంపురం వెంకటేశ్వర్,నేత్ర వైద్యులు డాక్టర్ అభిషేక్,నేత్ర నిపుణులు సిహెచ్ ప్రభాకర్ లు మాట్లాడుతూ,జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 150 మంది తమ పేర్లు నమోదు చేసుకొని,వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని, బీపీ, షుగర్ పరీక్షలు అనంతరం 60 మంది కంటి ఆపరేషన్ కొరకు అర్హత సాధించారని తెలిపారు. రేకుర్తి ఆసుపత్రి మార్గదర్శకాల ప్రకారం గురువారం 30 మందిని, మరో 30 మందిని రెండో విడతగా రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడం పట్ల నిర్వహకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ సుగుణాకర్ రెడ్డి,జోనల్ చైర్ పర్సన్ సద్దెనపు రామచందర్, జిల్లా కోఆర్డినేటర్ శ్రీరామోజీ రమేష్ బాబు, కార్యదర్శి సిహెచ్ రాఘవేంద్రరావు,కోశాధికారి బళ్ళు శంకర్ లింగం,సభ్యులు అంకులు, వేముల ప్రవీణ్,నారాయణ పాఠశాల సిబ్బంది అపర్ణ,శ్రీనివాస్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుని ఇంటికి తేనేటి విందుకు హజరైన మంత్రి తుమ్మల

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రావు రాపర్తి నగర్ 58వ డివిజన్ వివేకానంద కాలనీలో ఉన్న తెలంగాణ స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు ( ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు ) స్వగృహానికి విచ్చేసి తేనేటి విందును ఆస్వాదించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన తెలంగాణ ఉద్యమకారులను గుర్తుపెట్టుకుని ఏ ఆపద వచ్చినా ఎల్లవేళలో వెన్నంటి ఉండి కాపడుకుంటూ వస్తానన్నారు. స్థానికంగా ఉన్న డంపింగ్ యార్డ్ ను నగరానికి దూరంగా తరలిస్తానని హామీ ఇచ్చారు. తన స్వగృహానికి వచ్చిన సందర్భంగా డాక్టర్ కే వి కృష్ణారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గెలిచిన తర్వాత మమ్మల్ని గుర్తించుకుని ప్రత్యేకంగా మా స్వగృహానికి రావడం చాలా గొప్ప విషయంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు, ప్రముఖ వైద్యులు,వివిధ కుల సంఘాల నాయకులు , ప్రజాసంఘాల నాయకులు, మెడికల్ రిప్రజెంట్లు మరియు స్థానిక డివిజన్ వాసులు పాల్గొన్నారు.

# 6న బాన్సువాడ శ్రీ సంతోషిమాత ఆలయ వార్షికోత్సవం


టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపల్ కేంద్రంలోని అయ్యప్ప ఆలయం ప్రక్కన నూతనంగా నిర్మించిన శ్రీ సంతోషి మాత ఆలయం వార్షికోత్సవం జనవరి 6 శనివారం నిర్వహించనున్నట్లు బాన్సువాడ అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు ముదిరెడ్డి విట్టల్ రెడ్డి, కార్యదర్శి కరట్ల కట్ల శంకర్ గౌడ్, కోశాధికారి ధనగారి కృష్ణారెడ్డి గురుస్వాములు గురువారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. బాన్సువాడ అయ్యప్ప మాలాధారణ వ్యవస్థాపక గురుస్వాముల ప్రత్యేక పర్యవేక్షణలో కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. జనవరి 6 శనివారం ఉదయం 6 గంటల నుండి అమ్మవారికి ప్రత్యేక సామూహిక పంచమృత అభిషేకాలు, 9 గంటలకు కుంకుమార్చనలు, 11 గంటలకు సహస్రనామ పారాయణం, పూజా కార్యక్రమాలు ఉంటాయని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా సంతోషిమాత అమ్మ స్వాముల బృందం తో పాటు, బాన్సువాడ పట్టణంలోని మాతాస్వాములు, భక్తులు, హిందూ బంధువులు, అయ్యప్ప మాల ధరించిన గురుస్వాములు, స్వాములు, అందరూ సకాలంలో సా కుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీ సంతోషిమాత ఆలయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్ (ఐఆర్ఎస్) ను సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం సిఐటియు ప్రతినిధి బృందం కోరింది. గురువారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్లో సింగరేణి నూతన చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టన బలరాం నాయక్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదల, వారు ఎదుర్కొంటున్న సమస్యలు అదేవిధంగా గత సంవత్సరం సెప్టెంబర్ లో చేసిన ఒప్పందంలోని మిగల అంశాలు అమలు చేయించడంలో చొరవ తీసుకొని, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు సీఎండి కి వినతి పత్రం అందజేశారు. స్పందించిన సిఎండి కాంట్రాక్ట్ కార్మికులకు



30లక్షల రూపాయల భీమా అమలు చేస్తామని, ఇఎస్ఐ అమలు కోసం కృషి చేస్తామని, అదేవిధంగా వేతనాల పెంపుదల, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, కాంట్రాక్ట్ కార్మికులకు మంచి భవిష్యత్తు కల్పిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. సిఐటియు ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు, రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్ తదితరులు కలరు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 05-01-2024


## ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు జరిగేలా చూడాలి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుబ్బారాయుడు



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరిగేలా చూడాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుబ్బారాయుడు వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం పట్టణంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ, పిల్లల వ్యాధి నిరోధక టీకాలు, కుటుంబ నియంత్రణ తదితర ఆరోగ్య అంశాలపై ఏఎన్ఎం లకు, ఆశ లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లలందరికీ సరైన సమయానికి సరైన వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఫయాస్ ఖాన్, పట్టణ వైద్యాధికారి డాక్టర్ రమేష్, సిహెచ్ఓ కే గంగాధర్, ఎంఎల్హెచ్పీ లు, ఏఎన్ఎం లు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల్లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

జాతీయస్థాయి ఐఎన్టిఎస్ఓ ఒలింపియాడ్ పరీక్షలలో పట్టణానికి చెందిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి,సత్తా చాటారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఏ నవీన్ కుమార్ పోటీ పరీక్షల్లో అర్హత సాధించిన 88మంది విద్యార్థులను అభినందించి,ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యాన్ని, విద్యార్థులను పాఠశాల యాజ మాన్యం డైరెక్టర్ శ్రీవిద్య,చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్,ఏజిఎం ఎం రాజు,కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు లు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డిన్ ఎర్ర సంపత్,సి బ్యాచ్ ఇంచార్జ్ రవి కుమార్,ఒలంపియాడ్ ఇంచార్జ్ లావణ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రజాపాలన వివరాలు

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ప్రజాపాలన ఏడవ రోజు (05-01-2024) శుక్రవారం జిల్లాలో 21 మండలాలు, నాలుగు మున్సిపాలిటీల పరిధిలోని 96 ప్రదేశాలలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. షెడ్యూల్ ప్రకారం మండల/గ్రామ/మున్సిపాలిటీలలో గ్రామ సభల నిర్వహణ జరుగుతుందన్నారు. ఉదయం షెడ్యూల్ లో 8 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు చింతకాని మండలం నాగులవంచ, రామక్రిష్ణాపురం, ఏన్కూరు మండలం ఏన్కూరు, కల్లూరు మండలం చంద్రుపట్ల, కల్లూరు, చెన్నూరు, కామేపల్లి మండలం కామేపల్లి, జగన్నాధతండా, ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా, ఏదులాపురం, కొణిజర్ల మండలం కొణిజర్ల, కొత్తకాచారం, కూసుమంచి మండలం మునిగేపల్లి, గట్టుసింగారం, మధిర మండలం వంగవీడు, మధిర మున్సిపాలిటీ 22 వ వార్డు, 9 వ వార్డు, ముదిగొండ మండలం చిరుమర్రి, యడవల్లి లక్ష్మీపురం, నేలకొండపల్లి మండలం చెరువుమాదారం, నేలకొండపల్లి, పెనుబల్లి మండలం లంకపల్లి, తెలగవరం (కెడబ్లూ), రఘునాథపాలెం మండలం సూర్యతండా, రాంక్యాతండా, సత్తుపల్లి మున్సిపాలిటీ 20 వ వార్డు, సత్తుపల్లి మండలం తుంబూరు, నారాయణపురం, సింగరేణి మండలం కొత్తకమలాపురం, గేటురేలకాయలపల్లి, తల్లాడ మండలం రామానుజవరం, కుర్నవల్లి, తిరుమలాయపాలెం మండలం లక్ష్మీదేవిపల్లి, తెట్టెలపాడు, వేంసూరు మండలం వేంసూరు, మర్లపాడు, వైరా మున్సిపాలిటీ 17 వ వార్డు, 13 వ వార్డు, ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల, భీమవరం గ్రామాల్లో, మధ్యాహ్నం షెడ్యూల్ లో 2.00 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు చింతకాని మండలం నాగులవంచ, ఏన్కూరు మండలం ఏన్కూరు, కల్లూరు మండలం చంద్రుపట్ల, కల్లూరు, చెన్నూరు, ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా, పల్లెగూడెం, కొణిజర్ల మండలం కొణిజర్ల, తనికెళ్ల, కూసుమంచి మండలం నేలపట్ల, భగవత్‌వీడు, మధిర మండలం ఆత్కూరు, రాయపట్నం, మధిర మున్సిపాలిటీ 8వ వార్డు, ముదిగొండ మండలం పెద్దమండవ, మల్లారం, నేలకొండపల్లి మండలం చెరువుమాదారం, నేలకొండపల్లి, పెనుబల్లి మండలం కొత్తలంకపల్లి, చింతగూడెం, రఘునాథపాలెం మండలం జింకలతండా, శివాయిగూడెం, సత్తుపల్లి మండలం రామనగరం, కిష్టాపురం, సింగరేణి మండలం పాతకమలాపురం, జ్కెత్‌రాంతండా, తల్లాడ మండలం లక్ష్మీపురం, కుర్నవల్లి, తిరుమలాయాపాలెం మండలం హస్నాబాద్ కేశవాపురం, వేంసూరు మండలం వేంసూరు, భరణిపాడు, వైరా మున్సిపాలిటీ 8 వ వార్డు, 14 వ వార్డు, ఎర్రుపాలెం మండలం జమలాపురం, తక్కెళ్లపాడు గ్రామాల్లో, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఉదయం 51 వ డివిజన్ ఎన్ఎస్పి క్వార్టర్స్, బుర్హాన్‌పురం, 52 వ డివిజన్ లెనిన్‌నగర్, బాలాజినగర్, 53 వ డివిజన్ సహకారనగర్, ఎన్ఎస్పిక్యాంపు, 54 వ డివిజన్ విడిఓస్ కాలనీ, 55 వ డివిజన్ విడిఓస్ కాలనీ, వేణుగోపాల్ నగర్, 56 వ డివిజన్ విజయనగర్ కాలనీ, 57వ డివిజన్ వికలాంగుల కాలనీ, రమణగుట్ట, 58వ డివిజన్ బిసి కాలనీ, 59వ డివిజన్ దానవాయిగూడెం, మధ్యాహ్నం 41 వ డివిజన్ సీక్వెల్ రోడ్, చెరువుబజార్, 51 వ డివిజన్ ఎన్ఎస్పి క్వార్టర్స్, బురహాన్‌పురం, 52 వ డివిజన్ లెనిన్‌నగర్, బాలాజీనగర్, 53 వ డివిజన్ సహకారనగర్, ఎన్ఎస్పి క్యాంపు, 54 వ డివిజన్ విడిఓస్ కాలనీ, 55 వ డివిజన్ ద్వారకానగర్, వేణుగోపాల్ నగర్%--%1, 56 వ డివిజన్ విజయనగర్ కాలనీ, 57 వ డివిజన్ వికలాంగుల కాలనీ, 58 వ డివిజన్ బిసి కాలనీ, రమణగుట్ట, 59 వ డివిజన్ దానవాయిగూడెం ప్రాంతాలలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.






## సింగరేణి సేవా సమితి కేంద్రాన్ని సందర్శించిన మోడల్ విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల (మోడల్)కు చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులు వృత్తి విద్యలో భాగంగా గురువారం రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే విశిష్ట ఉత్పత్తుల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంబ్రాయిడరీ చేయు విధానాన్ని, చేతి సంచులు తయారీపై శిక్షణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి సందర్శనల ద్వారా విద్యార్థులు చదువుతోపాటుగా వృత్తివిద్య అయినా అప్పారెల్ (వివిధ రకాల దుస్తులు కుట్టుట) యందు నైపుణ్యం సంపాదించుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పారెల్ శిక్షకురాలు స్వప్న, ఉపాధ్యాయులు శ్రీకాంత్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు

# దృష్టిలోపం ఉంటే జీవితమే అంధకారం

### లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి వేడుకల్లో మేయర్ నీతూ కిరణ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భగవంతుడు ఇచ్చిన అవయవాల్లో ఏ అవయవం లోపించినా, అందులో దృష్టి లోపం ఉంటే జీవితమే అంధకారమని నగర మేయర్ దండు నీతు కిరణ్ అన్నారు. స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్, జిల్లా అందుల వనరుల కేంద్రం, జిల్లా మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ, జిల్లా ప్రభుత్వ ఆంధ ఉద్యోగుల సంఘం, అందనిరుద్యోగ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి వేడుకలకు మేయర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అనే విషయం అందరికీ తెలుసు అని, శరీరంలో ఏ అవయవం లోపించి తక్కువైనా ఏదో విధంగా నెట్టుకు రావచ్చు కానీ దృష్టిలోపం ఉంటే జీవితాన్ని నడపడం చాలా కష్టం అవుతుంది అన్నారు. ఈ సృష్టిని దేవుడు చాలా అందంగా, రకరకాలుగా వస్తువులను సృష్టించాడని మనిషి ఏదైనా వస్తువును చూసినప్పుడు మాత్రమే దాని అవసరాన్ని అందాన్ని అర్థం చేసుకోగలుగుతాడని అన్నారు. అదే విధంగా చూడలేని దృష్టిలోపం ఉన్నవారికి నరకమే అన్నారు. కానీ నేడు అందరూ తమ దృష్టి లోపాన్ని పక్కనపెట్టి ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతున్నారని గుర్తు చేశారు. అందుల్లో ఆత్మవిశ్వాసం, పట్టుదల అధికంగా ఉంటుందని, దానివల్ల వారు దృష్టి గలవారి కంటే కూడా ఎన్నో విధాలుగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. అందుకే వారు ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతున్నరన్నారు. వారిని వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాన్ని, వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తున్న స్వచ్ఛంద సంస్థలను ఆమె ప్రత్యేకంగా ప్రశంసించారు.అందులకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్టే.. సంక్షేమ అధికారి రసూల్ బి అనంతరం గౌరవ అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేయడం దేవునికి సేవ చేయడంతో సమానం అన్నారు. చాలామంది పుణ్యం కోసం కాశీ రామేశ్వరం వెళ్తారు కానీ తమ పొరుగున ఉన్న దివ్యాంగులకు సేవ చేస్తే పుణ్యం లభిస్తుందని ఆమె తెలియజేశారు. జిల్లాలో అందుల అభివృద్ధికి కృషి చేస్తున్న స్నేహ సొసైటీని ఆమె ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఇందులో భాగంగా అంద విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ఆహుతులను అలరించారు. అదేవిధంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. రాజేందర్, స్నేహ సొసైటీ కార్యదర్శి సూరి సిద్దయ్య, ఆంధ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సాగర్, అంద ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సాయన్న, అంద నిరుద్యోగుల సంఘం అధ్యక్షుడు ఇలియాస్ ఉద్దీన్, ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## దృష్టి మరల్చి గొలుసు చోరీలకు పాల్పడుతున్న నిందితురాలి అరెస్టు

### 12 లక్షల రూపాయల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు




టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

నగల షో రూమ్ లో బంగారు ఆభరణాలు విక్రయించే వారి దృష్టి మరల్చి బంగారు గొలుసులు చోరీకి పాల్పడుతున్న నిందితురాలిని సరూర్ నగర్ పోలీసులు అరెస్టు చేసి బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్న సంఘటన సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కేసుకు సంబంధించిన వివరాలను ఎల్బీనగర్ జోన్ డిసిపి సాయి శ్రీ గురువారం ఆమె కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి పూర్తి వివరాలు వెల్లడించారు. మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల సంజీవయ్య కాలనీకి చెందిన కొంగలి నరేందర్ తన భార్య గౌతమి తో కలసి వృత్తిరీత్యా సినిమాల్లో జూనియర్ ఆర్టిస్ట్ కాగా కర్మన్ఘాట్ భూపేష్ గుప్తా నగర్ జనార్ధన్ కాలనీలో నివసిస్తున్నారు.ఈ క్రమంలో గోనెల గౌతమి తన భర్త నరేందర్ కు వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో ఎలాగైనా తక్కువ వ్యవధిలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశ కలిగింది.దీంతో తన ఆలోచనకు పదును పెడుతూ గత నెల డిసెంబర్ 31న మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో దిల్సుఖ్నగర్ కమలా నగర్ లోని లలిత జ్యువెలరీ షోరూమ్ కు వచ్చి బంగారు గొలుసులు చూపించవలసిందిగా సేల్స్ ఎగ్జిక్యూటివ్ ని అడిగింది. దీంతో సదరు సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఒక ట్రేలో బంగారు గొలుసులను తీసుకొచ్చి నిందితురాలు గౌతమి కి చూయించింది.అప్పుడు బంగారు ఆభరణాలను కొనుగోలు చేసేందుకు పరిశీలిస్తున్నట్లుగా కాసేపు నటించింది. ఈలోపు సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఇతర ట్రేలు చూస్తుండగా పరిశీలిస్తుండగా నిందితురాలు గౌతమి ఇదే అదనుగా భావించి ట్రే లో ఉన్న 24 గ్రాముల ఒరిజినల్ బంగారు గొలుసును తీసుకొని ఆ స్థానంలో డూప్లికేట్ బంగారు గొలుసును ఉంచి,తాను బంగారు గొలుసు కొనుగోలు చేయడానికి తర్వాత వస్తానని సేల్స్ ఎగ్జిక్యూటివ్ తో చెప్పి అక్కడినుండి జారుకుంది.తరువాత సేల్స్ ఎగ్జిక్యూటివ్ బంగారు గొలుసులు పరిశీలించగా అందులో ఒకటి నకిలీదని తేలింది. ఈ విషయంపై లలిత జ్యువెలర్స్ నిర్వాహకులు సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సిసి టీవీ ఫుటేజ్ ని పరిశీలించి వాటి ఆధారంగా విచారణ చేపట్టి బంగారు గొలుసు దొంగిలించింది గౌతమి అని నిర్ధారించారు.ఈ క్రమంలో గురువారం కర్మన్ ఘాట్ వద్ద నిందితురాలు గౌతమిని పోలీసులు అరెస్టు చేసి ఆమె నుండి 12 లక్షల రూపాయల విలువైన 190 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని,నిందితురాలిని తమదైన శైలిలో పోలీసులు విచారించగా తన భర్తకు వచ్చే ఆదాయం సరిపోక జూబ్లీహిల్స్, సరూర్నగర్,మహంకాళి,చైతన్యపురి పోలీస్ స్టేషన్ ఇలా పరిధిలో నేరాలకు పాల్పడినట్లుగా నిందితురాలు అంగీకరించినట్లుగా డీసీపీ సాయిశ్రీ తెలిపారు. రాచ కొండ సిపి జి.సుధీర్ బాబు ఆదేశాల మేరకు డీసీపీ సాయి శ్రీ పర్యవేక్షణలో నిందితురాలిని అరెస్టు చేయడం జరిగింది.అదనపు డిసిపి బి. కోటేశ్వరరావు,సరూర్నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే.శ్రీనివాస్,డిఐ కే.యాదగిరి,డిటెక్టివ్ సబ్ ఇన్స్పెక్టర్ సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విధిలో ఉన్న జర్నలిస్టులను అధికారులు అక్రిడిటేషన్ అడగవద్దు

### - డి జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

పని చేస్తున్నటువంటి జర్నలిస్టులను కొంతమంది అధికారులు, జర్నలిస్టులు మీకు అక్రిడిటేషన్ కార్డు ఉందా అని హేళన చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి.? అసలు అక్రిడిటేషన్ అంటే ఏంటో తెలుసా..? ఏది ప్రజా ప్రయోజనం.? ఏది స్వీయ ప్రయోజనం..? లేక ప్రజా సమస్యల మీద అక్షరాలను సంధించి గొప్ప జర్నలిస్టులు డి.జే.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్ తెలిపారు.అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టులా రాత్రి, పగలు అనే తేడా లేకుండా ప్రజా సమస్యలను పైన ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ఏ వేతనం లేకుండా అన్ని సమస్యలు స్వీకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పని చేస్తున్నటువంటి జర్నలిస్టులను కొంతమంది అధికారులు, జర్నలిస్టులు మీకు అక్రిడిటేషన్ ఉందా అని హేళన చేసిన సందర్భాలు చవిచూస్తున్నాము. ఇప్పటికైనా చిన్న పత్రికలో పనిచేసే జర్నలిస్టులకు నూతనంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి మమ్ములను గౌరవించే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.మనం విన్నది. లేదా చూసింది. సమంజసమైతే దాన్ని వార్తగా పరిగణించవచ్చు. అయితే ఈ సమంజసం అనే దాంట్లో ఖచ్చితంగా ప్రజా ప్రయోజనం ఇమిడి ఉండాలి. ప్రజా ప్రయోజనాన్ని ఎట్లా గుర్తించాలంటే ఉదాహరణకు మీది డి.జె.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ వేములవాడ రాజన్నని దర్శించుకున్న ఫలానా నేత' అని వార్త పంపిస్తుంటారు. ఇది ఖచ్చితంగా స్వీయ ప్రయోజనమే. ఇందులో ఎలాంటి ప్రజా ప్రయోజనం లేదు. ఎందుకంటే వేములవాడని దర్శించుకోవడం కేవలం ఆయన మేలు కోసమే. మరి అలాంటి విషయం వార్తగా పంపించవచ్చా..?

ఇందులో ఏద్కెనా ప్రజలకు ఉపయోగం ఉన్నదా..? ఒక్కసారి ఆలోచించండి. ఇక ప్రజా ప్రయోజన విషయాన్ని గుర్తించడం ఎలా అంటే ఉదాహరణకు... అన్ని అర్హతలుండి పించన్లు అందక అవస్థలు పడుతున్న అవ్వలు.. ఇది ముమ్మాటికీ ప్రజా ప్రయోజనమే..? అలాగే హాస్టల్లో నీళ్లు రాక బాలికల అరిగోస ఈ విషయం కూడా నూటికి నూరుశాతం ప్రజా ప్రయోజనమే. ఇలా చూడాలే కానీ ప్రజల ఉపయోగాలు. ప్రజల గోసలు..ప్రజల ఆశలను విలేకరి పసిగట్టగలరు. మరి మనం చేస్తున్నదేంటి? దేవుడిని దర్శించుకున్న నేత, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మహిళా నేత.. ఇలా ఎవరికో ప్రయోజనం కల్గించే విషయాన్ని వార్త అంటూ ప్రచురిస్తూ పత్రికా విలువలను, ప్రతిష్ఠను పూర్తిగా దిగజార్చుతున్నారు. విలేకరి దృష్టి ఎల్లప్పుడూ ప్రజా సమస్యల మీద అక్షరాలను సంధించి గొప్ప జర్నలిస్టులుగా కీర్తి ప్రతిష్టలను సంపాదిద్దామా..? సవ్య మార్గంలోనే ఉండాలి. నేతలకు విలేకర్లు శుభాకాంక్షలు తెలిపేదేంటి? పోలీసులకు విలేకర్లు శాలువలు కప్పేదేంటి? ఇవన్నీ చేస్తూ వాటికి కవరేజీ ఇవ్వడం ఎంతవరకు సబబు. ఒక పత్రికలో ఒక వార్త వచ్చిందంటే ఎంతో గొప్ప విషయంగా పరిగణించాలి. అంతే తప్ప తమ ప్రయోజనం కోసం. తమ స్వార్థం కోసం ఏద్కెనా వార్తగా పంపిస్తానంటే అది తను పనిచేస్తున్న పత్రిక పరువును గంగలో కలుపుతూ ఆ పత్రికకు విలేకరిగా పనిచేస్తూ స్వయంగా తన పరువు, విలువలను పూర్తిగా మసకబారించుకోవడమే. మరి మసకబారిన పత్రికా విలేకర్లకు సమాజం గుర్తింపునిస్తుందా? ఒక్కసారి ఆలోచించుకోండి. మసకబారిన ప్రతిష్ఠతతో విలేకర్లమని మనం మనమే చెప్పుకుందామా? లేక ప్రజా సమస్యల మీద అక్షరాలను సంధించి గొప్ప జర్నలిస్టులుగా కీర్తి ప్రతిష్టలను సంపాదిద్దామా? మీరే తేల్చుకోండి. ఇలాంటి వార్తలు రాయాలని తోటి పత్రికా సహోదరులకు తెలియజేసారు.

TIMES OF VARTHA (06-01-24)ff_times of varha main (13-2).qxd 1/5/2024 6:36 AM Page 7



# గురువారం గ్రామ, మున్సిపల్ వార్డుల్లో 37751 దరఖాస్తులు స్వీకరణ



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లాలో గురువారం 153 గ్రామ మున్సిపల్ వార్డులలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి 35,991 దరఖాస్తులతో పాటు మరో 1760 ఇతర దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కాగా ఇప్పటివరకు నిర్వహించిన ప్రజా పాలనలో 489 గ్రామ వార్డు సభలు నిర్వహించి 2,28,516 దరఖాస్తుల తో పాటు మరో ఇతర సమస్యలకు సంబంధించి 8818 దరఖాస్తులు స్వీకరించామని కలెక్టర్ తెలిపారు.

# సీనియర్ జర్నలిస్ట్ గర్దాస్ శేఖర్ కు మాతృవియోగం



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టు ప్రజాహితం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గర్దాస్ శేఖర్ మాతృమూర్తి గర్దాస్ బాగవ్వ గురువారం మధ్యాహ్నం ఒంటి గంటకు దోమకొండ లోని స్వగృహంలో పరమపదించారు. శుక్రవారం రోజు మధ్యాహ్నం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఆరుకోట్ల అవినీతిపై విచారణ చేయండి

## ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన కౌన్సిలర్ సుధీర్, మాజీ జడ్పీటీసీ సారంగపాణి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీలో గతకమిషనర్ హయాంలో జరిగిన రూ.6 కోట్ల అవినీతిపై అధికారులతో విచారణ చేయించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు కు 1వ వార్డు కౌన్సిలర్ సుధీర్, మాజీ జడ్పీటీసీ సారంగపాణి వినతి పత్రం అందజేశారు. గురువారం వర్ధన్నపేట మున్సిపాలిటీలో జరిగిన ప్రజాపాలనకు వచ్చిన ఎమ్మెల్యేకు సభలో వినతి పత్రం అందజేసి, దీనిపై పూర్తి విచారణ చేయాలని అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో పాటు వారి వెనుక పెద్దలను కూడా బయటకు తీసుకురావాలని వారు ఎమ్మెల్యేకు సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇదిప్రజల సోమ్ము వారికే చెందే విధంగా చేస్తానని దీనిపై విచారణ చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు.

# సందేహాలను నివృత్తి చేసుకోవాలి

## దరఖాస్తుల స్వీకరణను పరిశీలించిన తహసిల్దార్

## వర్ధన్నపేట తహసిల్దార్ విజయ సాగర్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



అభయహస్తం ఆరు గ్యారెంటీల పథకానికి దరఖాస్తు చేసుకునే అర్హత గల లబ్ధిదారులకు ఎలాంటి సందేహాలు కలిగిన గ్రామస్థాయి అధికారులైన వివోఏలు, అంగన్వాడి కార్యకర్తలతో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద నివృత్తి చేసుకున్న తర్వాతనే దరఖాస్తులను సమర్పించాలని క్లస్టర్ సూపర్వైజింగ్ ఆఫీసర్ వర్ధన్నపేట తహసిల్దార్ విజయ సాగర్ సూచించారు. గురువారం మండలంలోని ఇల్లంద గ్రామంలో గ్రామ సర్పంచ్ సుంకరి సాంబయ్య అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా దరఖాస్తుల స్వీకరణ కోసం ఏర్పాటుచేసిన కౌంటర్లను పరిశీలించారు. దరఖాస్తు ఫామ్ లో లబ్ధిదారుల వివరాలను నమోదు చేసే విధివిధానాలను వివోఏలు, అంగన్వాడీ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దరఖాస్తుదారులకు ఎలాంటి సందేహాలు కలిగిన కౌంటర్ వద్దకు వెళ్లి పూర్తిస్థాయిలో నివృత్తి చేసుకున్న తర్వాతనే దరఖాస్తు ఫారంలో పూర్తిస్థాయి వివరాలను నమోదు చేసి, దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రామ ప్రత్యేక అధికారి డిప్యూటీ తహసిల్దార్, ఎంపీటీసీలు పిట్టల జ్యోతి రమేష్, శ్రీనివాస్, ఏపిఎం వేణు, ఉపసర్పంచ్ రాజకుమార్, వార్డ్ మెంబర్లు, సీసీలు గోలి కొమురయ్య, స్వామి, పంచాయతీ కార్యదర్శి రామారావు, ఈజిఎస్, వైద్య ఆరోగ్యశాఖ మొదలగు శాఖల అధికారులు సిబ్బంది వివోఏలు ఆకుల స్రవంతి, తక్కలపెల్లి శోభ, పద్మావతి, కత్తి స్రవంతి, రమ్య, రమా, అంగన్వాడీ టీచర్లు బేతి మాధవి, భారతి, భాగ్యలక్ష్మి, గ్రామ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# రావినూతలలో ప్రజా పాలన కార్యక్రమం

## భారీ ఎత్తున తరలివచ్చిన ప్రజలు

టైమ్స్ ఆఫ్ వార్త- బోనకల్





కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారంటీ పథకాలకు అందించేందుకు ప్రజల వద్దకే పాలన అంటూ ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వాటి ద్వారా దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని రావినూతల,బోనకల్ గ్రామంలో గురువారం వారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి ఎంపీడీవో బయ్యారపు అశోక్ తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్,ఎస్సై సాయికుమార్ రవినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, కో ఆప్షన్ సభ్యులూ షేక్ జమాలుద్దిన్,డిప్యూటీ తాసిల్దార్,ఆర్ ఐ గుగులోత్ లక్ష్మణ్ ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రజల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించారు.ఉదయం నుంచి అన్ని కౌంటర్లలో భారీగా క్యూలైన్లు దర్శనమిచ్చాయి.జనవరి 6వ తేదీ వరకు అధికారులు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. నిత్యం ప్రతీ రోజు రెండు గ్రామాల్లో సభలను నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు.ప్రజా పాలన కౌంటర్ల వద్ద ఉదయం నుంచే దరఖాస్తు దారులు బారులు తీరారు.దరఖాస్తు పత్రాలను ప్రజలకు వివిధ శాఖల సిబ్బందితో ప్రభుత్వమే అందించి స్వీకరించే ఏర్పాట్లు చేసింది.ఈ కార్యక్రమంలో శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుచెబ్రోలు వెంకటేశ్వర్లు, రావినూతల సొసైటీ అధ్యక్షులు మైనేని నారాయణ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ జానీ పాషా, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, వట్టికొండ రామ కృష్ణ,చేబ్రోలు మల్లికార్జున్, షేక్ జానీ అవునూరి సత్యనారాయణ, ఏసుపోగు హేమూన్, శ్రీపాటి నాగరాజు, ఎస్సీ సెల్ శ్రీను, గంగరాజు, కొత్తపల్లి దానేలు, కొత్తపల్లి రాజేష్, కొత్తపల్లి రవి, యువత పాల్గొన్నారు.

# సదరం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి శేషాద్రి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

జిల్లాలో ఈ నెల 9వ తేదీ నుండి నిర్వహించనున్న సదరం శిబిరాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శిబిరం నిర్వహించడం జరుగుతుందని, గతంలో పొందిన సదరం సర్టిఫికెట్ కాల పరిమితి పూర్తయిన వారు రెన్యువల్ కొరకు, నూతన సర్టిఫికెట్ పొందేందుకు అభ్యర్థులు మీ-సేవ కేంద్రంలో స్లాట్ బుక్ చేసుకొని సకాలంలో హాజరు కావాలని తెలిపారు. ఈ నెల 9, 24 తేదీలలో శారీరక దివ్యాంగులు-ఆర్థో (100 మంది), 12, 22 తేదీలలో మూగ, చెవుడు (100 మంది), 19, 31 తేదీలలో కంటిచూపు (60 మంది), 23, 30 తేదీలలో మానసిక దివ్యాంగులు (100 మంది) శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, అర్హులైన అభ్యర్థులు సకాలంలో హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పామాయిల్ కర్మాగారం నిర్మాణ పనులు సంవత్సరం లోగా పూర్తి చేయాలి

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



టైమ్స్ అఫ్ వార్త - కొనిజర్ల

పామాయిల్ కర్మాగారం నిర్మాణ పనులు సంవత్సరం లోగా పూర్తి చేయాలని, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మంత్రి కొనిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామం అంజనాపురం లో గోద్రెజ్ కంపెనీ చే నిర్మించ తలపెట్టిన పామాయిల్ కర్మాగార స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూ. 275 కోట్ల పెట్టుబడితో గోద్రెజ్ కంపెనీచే పామాయిల్ కర్మాగారం జిల్లాలో నిర్మిస్తున్నారని తెలిపారు. కర్మాగారం, విత్తన గార్డెన్, రిఫైనరీ, నర్సరీల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కర్మాగారం, ఇతర అవసరాల కొరకు 180 ఎకరాల స్థలం అవసరం కాగా, 113.15 ఎకరాల స్థల సేకరణ జరిగినట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన రైతులతో మంత్రి సంభాషించారు. ఆయిల్ పామ్ సాగుతో మంచి లాభాలు ఉన్నాయని, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్, కొనిజర్ల ఎంపిపి మధు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల కొరకు దళారీలను ఆశ్రయించరాదు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్

దరఖాస్తుల కొరకు వాటిని పూరించేందుకు దళారీలను ఆశ్రయించరాదని ప్రభుత్వమే అన్ని ఏర్పాట్లు చేసినట్లు మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ తెలిపారు. గురువారం ప్రజాపాలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ మండలం రెడ్యాల గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభయహస్తం పథకం కింద దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి శాసనసభ్యులు మురళి నాయక్ హాజరై మాట్లాడుతూ నిరుపేదల ఆర్థిక అభివృద్ధి పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన అభయహస్తం కింద పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వమే దరఖాస్తులను ఉచితంగా అందిస్తున్నది అన్నారు అదేవిధంగా దరఖాస్తులను పూర్తి సమాచారం నింపేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అధికారులను కూడా నియమించిందని లబ్ధిదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ దళారీలను ఆశ్రయించరాదని అధికారులను సంప్రదించాలన్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు రెడ్యాల, జమాళ్ళపల్లి, నడిగూడ, గడ్డిగూడెం గ్రామాల కు బస్సు సౌకర్యం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు అదేవిధంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రహదారి విస్తరణ కూడా చేపడతామన్నారు. ప్రజా పాలన కార్యక్రమం పై సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మరాదన్నారు ఆధార్ కార్డు జిరాక్స్ రేషన్ కార్డు జిరాక్స్ వంటివి జత చేసి ఇవ్వాలని ఆదాయ ధ్రువీకరణ పత్రం అవసరం లేదన్నారు. మీసేవ కేంద్రాలు ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తమ ప్రభుత్వం ప్రతి ఇంటి తలుపు సంక్షేమం పథకంతో తడుతుందని ఈ విషయంలో ఎటువంటి అపోహలకు తావివ్వరాదన్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు తమది ప్రజా సంక్షేమ ప్రభుత్వమని మరో మారు గుర్తు చేశారు. అనంతరం సభ ఆవరణంలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బండ వెంకన్న బృందం ఆధ్వర్యంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై తమ కళా ప్రదర్శనలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమాదేవి నియోజకవర్గ అధికారి సూర్యనారాయణ ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఎంపీటీసీ చింతల లలిత అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పథకాలపై అవగాహన, అర్హులకు అందేలా చేయడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

## పథకాల అమలు తీరు బాగుందని హర్షం వ్యక్తం

## సంక్షేమమే వికసిత్ లక్ష్యం సిజిహెచ్ఎస్ జిఓఎల్, ఏమ్ఓహెచ్ఎఫ్ డబ్ల్యూ న్యూఢిల్లీ డిప్యూటీ సెక్రటరీ కమల్ అరోరా




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించడం, పథకాలు అర్హులకు అందేలా తెలియజేయడానికి రూపొందించిన కార్యక్రమమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అని సి జి హెచ్ ఎస్ జిఓఎల్, ఎం ఓ హెచ్ ఎఫ్ డబ్ల్యూ న్యూఢిల్లీ డిప్యూటీ సెక్రటరీ కమల్ అరోరా అన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లాలోని నిజామాబాద్ రూరల్ మండలం, పాల్ద గ్రామంలో "వికసిత్ భారత్ సంకల్పయాత్ర" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వికసిత భారత్ సంకల్ప యాత్ర ప్రోగ్రామ్ పర్యవేక్షణ కోసం జీవోఐ బృందం డిప్యూటీ సెక్రటరీ కమల్ అరోరా, సిజిహెచ్ఎస్ జిఓఐ, ఎంఓ హెచ్ఎఫ్డబ్ల్యూ ఆదిత్య లోహియా నిజామాబాద్ జిల్లాలోని పాల్ద గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలపై వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్ ను వారు సందర్శించారు. అందులో అయుష్మాన్ భారత్ ప్రపంచంలోనే భారీ ఆరోగ్య హామీ కార్యక్రమం, ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన పథకం కింద ఏటా కుటుంబానికి రూ.5 లక్షల ఆరోగ్య భీమా, ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధీ పరియోజన పథకం కింద అందుబాటు ధరలలో నాణ్యమైన మందుల లభ్యత తదితర పథకాల అమలు గురుంచి ఈ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాలు తెలియని వారికి, వాటిని వినియోగించుకోకుండా ఇంకా మిగిలిపోయిన వారికి పథకాలు అందించడానికి ఒక పండుగలాగా వికసిత్ భారత సంకల్ప యాత్రను నిర్వహించడం జరుగుతుందన్నారు. పీఎం జీవన్ బీమా పథకం, వ్యవసాయపరంగా టెక్నాలజీ ఉపయోగిస్తూ డ్రోన్ ఉపయోగించుట, రీ సర్వే కార్యక్రమాల్లో ఆధునిక టెక్నాలజీ, ఐటీ పరంగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్, పిఎంజెఏవై, ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్, ఉజ్వల, జన్ ధన్ యోజన తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. అనంతరం ఆయా కేంద్ర ప్రభుత్వ పథకాలలో ఇప్పటికే లబ్ధి పొందిన వారి స్పందనను కార్యక్రమంలో తెలియజేశారు. పథకాల అమలు తీరు బాగుందని అధికారులను వికసితభారత్ సంకల్పయాత్ర పర్యవేక్షణ టీం అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుప్రియ, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్కాస్టింగ్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మ నాయక్, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. సుదర్శనం, ఎల్ డిఎం యు. నాగ శ్రీనివాసరావ్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ అంజన, డాక్టర్ వెంకటేశం, ఎంపీడీఓ మల్లేష్, ఇతర శాఖల అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ విజేత కమ్మర్పల్లి, కబడ్డీ విజేత కొత్తపల్లి

## ఆతిథ్యమిచ్చిన తిమ్మాపూర్ జట్టుకు కబడ్డీ రన్నరప్ ట్రోఫీ

## ముఖ్య అతిధుల చేతుల మీదుగా నగదు బహుమతి, ట్రోఫీల అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీలో కమ్మర్పల్లి జట్టు టోర్నీ ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకుంది. అదేవిధంగా కబడ్డీ ఛాంపియన్షిప్ ట్రోఫీ ని కొత్తపల్లి జట్టు కైవసం చేసుకుంది. ఇందులో పుది పోరులో పోరాడి ఓడిన ఆతిథ్యమిచ్చిన తిమ్మాపూర్ జట్టు రన్నరప్ ట్రోఫీని దక్కించుకుంది. ఈ సదర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో గత రెండు రోజులుగా నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో గెలుపొందిన విజేత జట్టుకు పదివేల రూపాయల నగదు బహుమతితో పాటు ఛాంపియన్షిప్ ట్రోఫీని అందజేశారు. అదేవిధంగా ద్వితీయ స్థానంలో నిలిచిన రన్నర్ గట్టుకు రూ. 4, 444వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ, దేవాలయ కమిటీ సభ్యులు, ఉప సర్పంచ్ నవీన్, ఎంపీటీసీ ఆస్మా హాజరుద్దీన్, నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి, మోర్తాడ్ పిఏసిఎస్ చైర్మన్ కళ్లెం అశోక్ రెడ్డిపాల్గొని క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. అయితే కబడ్డీ ప్రథమ స్థానం కొత్తపల్లి జట్టు కైవసం చేసుకోగా ద్వితీయ స్థానంలో తిమ్మాపూర్ జట్టు నిలిచిచింది. వాలీబాల్ లో కమ్మర్పల్లి జట్టు ప్రథమ స్థానం కైవసం చేసుకోగా ద్వితీయ స్థానంలో కోరుట్ల జట్టు నిలిచింది. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు బి. శ్యామ్, వ్యాయమ ఉపాధ్యాయులు రాజేందర్, నరేంద్ర చారి, రాజేష్, సురేందర్, ప్రేమ్ కుమార్, నాగేష్, నరేందర్, సురేష్, రాజశేఖర్, సందీప్, శశికుమార్, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
05-01-2024



## ప్రమాదవశాత్తు కుంటలో పడిన వృద్ధుడి మృతదేహం లభ్యం

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



చేపల వేటకు వెళ్లి ఓవ్యక్తి ప్రమాదవశాత్తు కుంటలో పడి మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలో బుధవారం చోటు చేసుకుంది. మృతిడి కుటంబ సభ్యులు, స్థానికుల కథనం ప్రకారం దమ్మన్నపేటకు చెందిన బెజ్జం వెంకట నర్సయ్య(70) ఈనెల 2వ తేదీ మంగళవారం సాయంత్రం చేపల వేటకు వెళ్లాడు. తెల్లారే సరికి కూడా నరసింహులు ఇంటికి రాకపోవడంతో అనుమానించిన కుటుంబసభ్యులు కుంట దగ్గరికి వెళ్లి అతని కోసం వెతికారు. కుంట దగ్గర బట్టలు చూసిన కుటుంబీకులు, స్థానికులు చేపలు పట్టబోయి ప్రమాదవశాత్తూ అందులో పడి చనిపోయి ఉంటాడని అనుమానించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈతగాళ్లను రప్పించి నరసింహులు జాడ కోసం వెతికినప్పటికీ ఫలితం లభించలేదు. గురువారం కుంటలో గాలించగా మృతదేహం లభ్యమైంది. చేపలకోసం వెళ్లి కుంట ఒడ్డున పాకురు ఉండడంతో ప్రమాదవశాత్తు అందులోపడి కాళ్లకు వలలు తట్టుకోవడంతో ఈత వచ్చిన అందులో పడి చనిపోయాడని కుటుంబసభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పెర్కొన్నారు. మృతదేహని వర్ధన్నపేట ప్రభుత్వ దవాఖానలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు.మృతిడి కుటుంబాన్ని పరమార్శించిన ఎమ్మెల్యే నాగరాజు దమ్మన్నపేటకు చెందిన బెజ్జం వెంకట నరసయ్య చేపల వేటకు వెళ్ళి ప్రమాదవశాత్తు చెరువులో పడి, ప్రాణం కోల్పోయిన అతని కుటుంబాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పరామర్శించి, ఆర్థిక సాయం చేసి, వారికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని మనోధైర్యం కల్పించారు.

## ఘనంగా ఎమ్మెల్యే తనయుడి జన్మదిన వేడుకలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:







వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు తనయుడు కె.ఆర్ దిలీప్ జన్మదినం సందర్భంగా గురువారం 44వ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయిత రాజు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం దిలీప్ పుట్టినరోజు సందర్భంగా మామునూర్ క్యాంప్ లో గల జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలలోని టెన్త్ క్లాస్ స్టూడెంట్స్ కి పరీక్ష పాడ్స్, పెన్నులను పంపిణీ చేశారు. కె.ఆర్ దిలీప్ ఇలాంటి మరెన్నో పుట్టిన రోజు వేడుకలను జరుపుకుంటూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటూ కేక్ కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకుంటూ కాయిత రాజు ఆధ్వర్యంలో యువత ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సింగారపు అచ్యుత్, పూర్ణచందర్, రమేష్, దిలీప్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నాడు కారు..సారు..పదహారు

(మొదటిపేజీ తరువాయి)

అసెంబ్లీకే వద్దనుకున్న ప్రజలు పార్లమెంట్‌కు బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటేస్తారన్న సందేహం సహజంగానే వస్తోంది. ఎందుకంటే పార్లమెంట్‌కు ఎన్నికయి వీరు ఒరగబెట్టేదేమీ లేదు.అందుకే మళ్లీ సెంటిమెంట్ పాచికను ముందుకు తెస్తున్నారు. చివరికి తెలంగాణ బలం, తెలంగాణ గళం , తెలంగాణ దళం బీఆర్ఎస్ కాబట్టి ఓటేయాలన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ వాయిస్ బలంగా వినిపించాలంటే బీఆర్ఎస్‌కే ఓటేయాలని ప్రజలకు చెప్పాలనుకుంటున్నాట్లు యువరాజు ప్రకటించారు. తెలంగాణలో 2014లో జమిలీ ఎన్నికలు జరిగాయి. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు ఒకే సారి జరిగాయి. 2018లో కేసీఆర్ ఆరు నెలలు ముందస్తుగా ఎన్నికలకు వెళ్లారు. అప్పుడు ఆయన ఆలోచన వేరే విధంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలు జమిలీగా జరిగితే జాతీయ అంశాల ప్రాతిపదికగా ఓటింగ్ జరుగుతుందని అదే జరిగితే తనకు నష్టం జరుగుతుందన్న ఉద్దేశంతో ఆయన ముందస్తుకు వెళ్లారు. అసెంబ్లీలో మంచి ఫలితం సాధించారు. రెండోసారి గెలిచిన ఊపులో పార్లమెంట్ ఎన్నికల్లోనూ స్వీప్ చేయవచ్చని అనుకున్నారు. సారు కారు పదహారు నినాదంతో ఎన్నికలకు వెళ్లారు. కానీ ప్రజలు లోక్ సభ ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు ఓటు వేసేందుకు ఆసక్తి చూపించలేదు. నాలుగు సీట్లు బీజేపీకి, మూడు సీట్లు కాంగ్రెస్ కు ఇచ్చారు. ఒక సీటు మజ్లిస్ ఖాతాలో ఎలాగూ పడుతుంది. అంటే.. బీఆర్ఎస్ నెంబర్ 9 దగ్గరే ఆగిపోయింది. ఇప్పుడు మరోసారి లోక్ సభ ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధమైంది. కానీ ఈసారి అధికారంలో లేదు. పరాజయాన్ని ఎదుర్కొని ప్రతిపక్ష పార్టీగా ఎన్నికలకు వెళ్తుంది. ఓ వైపు ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు దూకుడుగా వెళ్తున్న కాంగ్రెస్ , మోదీ మానియా ఇంకా ఉందని హడావుడి చేస్తున్న బీజేపీలను తట్టుకోవడం బీఆర్ఎస్‌కు అంత సులువు కాదు. ఈ విషయాన్ని కేటీఆర్ స్వయంగా అంగీకరిస్తున్నారు గనకనే.. తెలంగాణ సెంటిమెంట్ ను నమ్ముకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు లేకపోతే తెలం గాణకు డిల్లీలో వాయిస్ ఉండదని నమ్మించే ప్రయత్నం చేసినా ప్రజలు నమ్మరు. ఎందుకంటే గతం లో వాయిస్ ఇచ్చినా ఒరిగిందేమీ లేదని ప్రజలకు తెలుసు. బీఆర్ఎస్ అని జాతీయ పార్టీగా మార్చి నందున... తెలంగాణ కోసమే కొట్లాడుతామని తమను గెలిపించాలని కోరితే ప్రజలు నమ్ముతారా అన్నది కూడా ముఖ్యమే. ఎందుకంటే కాంగ్రెస్ ఎంపిలను గెలిపిస్తే కనీసం ఇక్కడ ప్రభుత్వం ఉ న్నందన ఉపయోగం ఉంటుంది. బిజెపి ఎంపిలను గెలిపిస్తే కనీసం కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీగా అయినా ప్రయోజనం చేకూరుతుంది. ఈ రెండు పార్టీలను కాదని బిఆర్ఎస్‌ను గెలిపించడానికి ఉన్న ప్రాతిపదిక ఏదీ లేదనే చెప్పాలి. బిఆర్ఎస్‌తో పలు రాష్ట్రాల్లో కాలుమోపిన వారు తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం పోరాడుతారంటే నమ్మశక్యంగా లేదు. తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష అని జాతీయ పార్టీల చేతుల్లోకి తెలంగాణ వెళ్తే ఆగమవుతుందని ఎంతగా చెప్పినా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు పట్టించుకోలేదు. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో పట్టించుకుంటారన్న గ్యారంటీ లేదు. అందుకే బీఆర్ఎస్ ఆందోళన చెందుతోంది. బీఆర్ఎస్‌కు ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలు అత్యంత విషమ పరీక్ష. గెలవకపోతే పార్టీని కాపాడుకోవడం చాలా కష్టమవుతుంది. అందుకే వదిలేసిన తెలంగాణ సెంటిమెంట్‌తో మరోమారు ప్రజలను మోసం చేసేందుకు బయలుదేరుతోంది.

# ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలి

**ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అధికారుల కృషి చేయాలి.**

**35 వార్డులో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రసంగిస్తుంటే ఫోన్ లలో నిమగ్నమైన అధికారులు**

**అధికారులు తీరుమారకుంటే చర్యలు తప్పవన్న ఎమ్మెల్యే**

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

టైమ్స్ అఫ్ వార్త : యాదాద్రి







తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అట్టడుగు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గురువారం 6, 9,12,35 వార్డులలో కొనసాగుతున్న ప్రజా పాలన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దరఖాస్తు తీసుకునేందుకు, సమర్పించేందుకు వస్తున్న ప్రజలతో అధికారులు ఎలా వ్యవహరిస్తున్నారు వారి పనితీరును నిశితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన అన్ని వర్గాల ప్రజలకు ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టగానే అభయ హస్తం పథకం కింద ప్రజల సంక్షేమం కోసం ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాల దరస్తులను తీసుకొని అధికారులకు అందచేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు. ప్రజా పాలన సదస్సులో పాల్గొన్న అధికారులు దరఖాస్తులను నమోదు చేసుకొని పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అదేవిధంగా కృషి చేయాలని కోరారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ప్రజల ఉద్దేశించి ప్రసంగిస్తుంటే ప్రజాపాలన సదస్సులో పాల్గొన్న ఉన్నత అధికారులు ఎమ్మెల్యే ప్రసంగాన్ని వినకుండా వారి వారి ఫోన్లో నిమగ్నంగా ఉండటం పట్ల పలువురు ఆశ్చర్య చకితులు అవుతున్నారు. అధికారులు ఎమ్మెల్యేకిచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించుకుంటున్నారు. సభా ప్రాంగణంలో ఎమ్మెల్యే ప్రజలతో కలుస్తున్న సమయంలోనే భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి బీర బీరా ప్రజా పాలన వేదిక నుండి వెళ్లిపోవడం పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పలు విధాలుగా చర్చించుకోవడం చూపరులకు ఆశ్చర్యపరిచింది.మహాలక్ష్మీ పథకం కింద ప్రతినెల 2500 ఆర్థిక సహాయం, 500 రూపాయలకి గ్యాస్ సిలిండర్ దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తులో విధిగా గ్యాస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కంపెనీ పేరును, సంవత్సరానికి వాడుకునే గ్యాస్ సిలిండర్ల సంఖ్యను పేర్కొన్నాలని ఎమ్మెల్యే వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హులైన కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని, అమరవీరులు ఉద్యమకారుల కుటుంబాలకు 250 చదరపు గజాల ఇంటి స్థలం కోసం సంబంధిత వివరాలు దరఖాస్తులో నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్, రెవెన్యూ డివిజన్ అధికారి అమరేందర్,భువనగిరి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోతన ప్రమోద్ కుమార్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్, ఆయా వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సేవ చేయడానికే వచ్చాం..

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**






టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

ప్రజల సేవచేయడానికే కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో గెలిపించారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటాన్నాని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వరంగల్జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీలోని 11వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో గురవారం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పిన వారు మారడం లేదన్నారు. కాంగ్రెస్ వారిని 420 గాళ్లు అని కేటీఆర్ అనడాన్ని ఆయన తప్పుపట్టారు. బీఆర్ఎస్ నాయకుల 390 గాళ్లని వారు దోపిడి దొంగలన్నారు. ప్రజలకు డయల్ ఎమ్మెల్యే కార్యక్రమం ప్రజల సమస్యలు పరిష్కరించడానికే ఏర్పాటు చేస్తున్నమన్నారు. ప్రజలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యంమని, ప్రజలు ఇబ్బందులు పడ కుండా ఎటువంటి అనుమానాలు ఉన్న అధికారులతో నివృతి చేసుకొని ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రజలు దళారులను నమ్మకుండా, ఎవరికి డబ్బులు ఇవ్వద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఏలేందర్, కౌన్సిలర్ సమ్మెట సుధీర్, టౌన్ అధ్యక్షులు కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, ఎండి అప్సర్, మున్సిపల్ కమిషనర్ జోనా, ఎమ్మార్వో, ఎంఈఓ, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బుక్స్ పంపిణీ వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలోని ఫిరంగి గడ్డ ప్రభుత్వ పాఠశాలలోని ప్రభుత్వ పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థినీలకు ఉచితంగా బుక్స్, పరీక్ష అట్టలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలోని పరిసర ప్రాంతాలను పరిశీలించి, సమస్యలపై అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడుతు పిల్లలందరూ బాగా చదివి, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావలన్నారు.

### ఐనవోలుమండలంలో..

హన్మకొండ ఐనవోలు మండలం కక్కిరాలపల్లి గ్రామంలో ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీ దరఖాస్తుల వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేష్ గౌడ్, టిపిసిసి అధికార ప్రతినిధి వెంకటేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు ఏలీషా, గ్రామ శాఖ అధ్యక్షుడు పైడ్ల సంపత్, ఎమ్మార్వో , ఎంపీఓ, ఏపీవో, మెడికల్ ఆఫీసర్, పోలీస్ అధికారులు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ అవగాహన రాహిత్యంతో కాంగ్రెస్ పై అవాకులు చెవాకులు

**అధికారం కోల్పోయిను అహంకారంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదు**

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి విమర్శ**

టైమ్స్ఆఫ్ వార్త-యాదాద్రి



తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి రెండుసార్లు అధికారం కట్టబెట్టారని అయినప్పటికీ ప్రజా సంక్షేమం మరచి సొంత సంక్షేమం పాల్పడడంతో ఇటీవల రాష్ట్రం జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పి ప్రతిపక్షం లో కూర్చ పెట్టారని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కేటీఆర్ వ్యాఖ్యలపై నిశితంగా విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన సదస్సులలో పాల్గొన్న అనంతరం ఆయన టిపిసిసి రాష్ట్ర నాయకులు తంగళ్ళపల్లి రవితో కలిసి మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో అట్టడుగు,బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఇచ్చినా ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అనిల్ కుమార్ రెడ్డి ఎదవ చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల కోసం డబుల్ బెడ్ రూలు నిర్మించి ఇస్తే కెసిఆర్ పాలనలో అన్ని డబల్ బెడ్ రూంలు పేదలకు అందచేశారనీ?, అర్హులైన పేద ప్రజలకు ఎన్ని కొత్త పెన్షన్స్, రేషన్ కార్డులు మంజూరు చేశారన్న విషయాలను సింహాలోకనం చేసుకొని విమర్శలు చేయాలని కుంభం అనిల్ కుమార్ రెడ్డి హితవుపలికార. శాసనసభ ఎన్నికల్లో ప్రజల గుణపాఠం చెపారని, అలాగే జరగబోవు లోకసభ ఎన్నికల్లో కూడా మరోమారు రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ కు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని. అంతేగాక టిఆర్ఎస్ పార్టీ తమ పార్టీ నాయకులకు,క్యాడర్ ను ముందుగా కాపాడుకోవాలని అనంతరం పోటీ గురించి ఆలోచించాలని ఆయన వివరించారు. ముందు ఆయా పార్లమెంట్ సెగ్మెంట్లలో బరిలో దిగే అభ్యర్థులను వెతుక్కోవాలని అనంతరం విజయం సాధిస్తామా అన్న విషయం పై పగటి కలలు కనాలని అనిల్ కుమార్ రెడ్డి హితవు పలికారు. ప్రభుత్వం ఏర్పడిన 48గంటల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఇచ్చిన హామీల్లో 2 హామీలు నేరవేర్చిన ఘనత పార్టీ కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ప్రజాపాలన కార్యక్రమంలో 5 గ్యారెంటీల కోసం ప్రజలు తండోపతండాలుగా హాజరై దరఖాస్తు చేసుకోవడం, రోజురోజుకు అన్ని వర్గాల ప్రజల నుండి వస్తున్న ప్రజా ధారణ చూసి ఓర్వలేక టిఆర్ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మతి కోల్పోయి టిఆర్ఎస్ పార్టీ ఆచరణకు సాధ్యం కానీ 420 అంటూ బుక్లెట్ విడుదల చేయటం ఆయన అవివేకానికి నిదర్శనమని ఆయన హెచ్చరించారు. టిఆర్ఎస్ పార్టీ గతంలో జరిగిన ప్రతి ఎన్నికల్లో అవగాహన లేక ఇబ్బందిగా హామీ ఇచ్చి ధనిక రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా తీర్చిదిద్దని అనిల్ కుమార్ రెడ్డి నిశితంగా విమర్శించారు. జరగబోవు పార్లమెంట్ ఎన్నికలకు నాయకులేని కార్యకర్తలేని టిఆర్ఎస్ పార్టీ అవగాహన సదస్సు చేస్తుందన్న విషయాన్ని ఆయన అవహేళన చేశారు. లోకసభ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ చేతులు మరో మారు చిత్తుగా ఓడిపోనున్నదని ఆయన హెచ్చరించారు. కేటీఆర్ గారు టిఆర్ఎస్ పార్టీకి ముందుంది ముసుర్ల పండుగ అన్న విషయాన్ని మరవరాదని ఇప్పటికైనా చేసిన తప్పులను ప్రజలకు వివరించి రాష్ట్ర ప్రజలకు క్షమాపణ కోరాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హితవు పలికారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీపై అర్థరహిత విమర్శలు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
05-01-2024


# అయోధ్య రామాలయం పేల్చేస్తాం!

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

అయోధ్య రామాలయ ప్రారంభానికి సన్నాహాలు జరుగుతున్న సమయంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది.యోగి ఆదిత్యనాథ్‌తో పాటు రామాలయాన్ని పేల్చేస్తామని బాంబు బెదిరింపులు వచ్చాయి. ఎస్‌టిఎఫ్ చీఫ్ అమితాబ్ యశ్‌ను కూడా హత్య చేస్తామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దర్యాప్తు చేపట్టి గోండాకు చెందిన తాహర్ సింగ్, ఓం ప్రకాష్ మిశ్రా అనే ఇద్దరు యువకులను అరెస్ట్ చేశారు. వీరిద్దరూ పారామెడికల్ ఇనిస్టిట్యూట్‌లో పని చేస్తున్నారని తెలిపారు. తాహర్‌సింగ్ మెయిల్స్‌ను సృష్టించగా ప్రకాశ్ బెదిరింపులకు పాల్పడినట్టు తెలుస్తోంది. వీరిద్దరూ నవంబర్‌లో ఎక్స్ (ట్విట్టర్)లో దేవేంద్ర ఆఫీస్ అనే హ్యాండిల్‌ను ఉపయోగించి ఈ మెయిల్ ద్వారా బెదిరింపులు పంపినట్టు ప్రాథమికంగా గుర్తించారు.ఐతే ఈ మెయిల్స్‌ను పాకిస్తాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐకి చెందిన జుబేర్ ఖాన్ అనే వ్యక్తికి సంబంధించినవని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నివాసం వద్ద భద్రత కట్టుదిట్టం చేశారు.

# కాంగ్రెస్‌లో గూటికి వైఎస్ షర్మిల

(మొదటిపేజీ తరువాయి)

'కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు సంతోషంగా ఉంది. దేశంలో అతి పెద్ద సెక్యులర్ పార్టీ కాంగ్రెస్. అన్ని వర్గాలను ఏకం చేసిన ఘనత హస్తం పార్టీది. వైఎస్సార్టీపీని కాంగ్రెస్ లో విలీనం చేసినందుకు సంతోషంగా ఉంది. వైఎస్ జీవితాంతం కాంగ్రెస్ పార్టీ కోసం పని చేశారు. నేను వైఎస్ అడుగుజాడల్లో నడుస్తాను.' అని షర్మిల పేర్కొన్నారు. ఇవాళ్టి నుంచి కాంగ్రెస్ లో వైఎస్సార్టీపీ ఓ భాగమని, కార్యకర్తలు, నేతలు, అభిమానులు కాంగ్రెస్ పార్టీ లక్ష్యాల మేరకు పని చేస్తారని చెప్పారు. 'మణిపూర్ లో హింస చాలా బాధ కలిగించింది. ఈ పరిస్థితులు మారాలంటే దేశంలో సెక్యులర్ పార్టీ అధికారంలోకి రావాలి. వైఎస్ జీవితాంతం కాంగ్రెస్ పార్టీ కోసమే కష్టపడి పని చేశారు. మా నాన్న అడుగుజాడల్లోనే నేనూ నడుస్తాను. కేసీఆర్ వ్యతిరేక ఓటు చీలకూడదనే తెలంగాణ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాం. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నది మా నాన్న కల. అది నెరవేర్చడానికి మనస్ఫూర్తిగా పనిచేస్తాను. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా నా శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. అధిష్టానం ఆదేశిస్తే ఏపీలోనే కాదు అండమాన్ లో పని చేయడానికైనా సిద్ధం.' అంటూ షర్మిల వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో షర్మిల చేరిన నేపథ్యంలో ఆమెకు అప్పగించే బాధ్యతలపై ఆసక్తి నెలకొంది. ఏఐసీసీలో పదవి ఇస్తారా. లేదా ఏపీ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగిస్తారా.? అనేది తెలియాల్సి ఉంది. అయితే, షర్మిలకు ఆంధ్రప్రదేశ్ పీసీసీ పగ్గాలు అప్పగించేందుకు రాహుల్ మొగ్గు చూపుతున్నారని సమాచారం. రాష్ట్ర కాంగ్రెస్‌లో షర్మిలకు ప్రాధాన్యం ఉంటుందని రాహుల్ గాంధీ స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. దీంతో ఆమెకు ఏపీ పగ్గాలు అప్పగించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఒకవేళ, అదే జరిగితే ఏపీలో అన్నాచెల్లెళ్ల మధ్య రాజకీయం మరింత ఆసక్తిగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అప్పట్లో, వైసీపీ తరఫున ఆమె పాదయాత్ర చేసి తన అన్న జగన్ కు అండగా నిలిచారు. అనంతరం తెలంగాణలో పార్టీని స్థాపించి ఇప్పుడు కాంగ్రెస్ లో విలీనం చేశారు. ఈ క్రమంలో రాజకీయం ఎలాంటి మలుపులు తిరుగుతుందో అనేది అందరిలోనూ ఆసక్తిగా మారింది.

# కాళేశ్వరలో బిజెపి వాటా నిరూపించాలి

(మొదటిపేజీ తరువాయి)

అయినా రేషన్ కార్డు అడుతున్నారని మండిపడ్డారు. తలెంగాణ ఉద్యమకారులు ఎఫ్ఐఆర్ కాపీలు పెట్టాలా?.. ఉద్యమకారులు అరెస్టై జైలుకు వెళ్లిన వివరాలన్నీ ప్రభుత్వం దగ్గరనే ఉన్నాయి.. మళ్లీ ఎఫ్ఐఆర్ కాపీలు అడగడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. ఎలాంటి దరఖాస్తులు లేకుండా అర్హులైన లబ్దిదారులందరికీ పథకాలు అమలు చేయాలని కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి ఏ విధంగా ఆదాయం సంపాదించారో ప్రతీ తెలంగాణ బిడ్డకు తెలుసన్నారు. ముఖ్యమంత్రి ప్రస్థానం ఎలా మెదలైందో.. తన ప్రస్థానం ఎలా మెదలైందో తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. సీఎం ఆదాయం ఎంతో.. తన ఆదాయం ఎంతో విచారణకు సిద్ధమని సవాల్ విసిరారు. కాళేశ్వరంపై పూర్తి వివరాలు ఎంపీ హోదాలో సీబీఐకు ఇస్తానన్న రేవంత్..సీఎంగా ఇప్పుడెందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు.

# ఉత్కంఠకు తెర

**ఆర్మూర్ మున్సిపాలిటీలో అవిశ్వాసం నెగ్గింది**

**మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పదవిని కోల్పోయింది**

**అవిశ్వాసం నెగ్గిందని ప్రకటించిన ఆర్డిఓ వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహాన్**






**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ మున్సిపల్ చైర్పర్సన్ పండిట్ వినీతపై అవిశ్వాస తీర్మానానికి తెర పడింది. ఆమెపై ఉన్న అవినీతి అక్రమాలకు సంబంధించి గతంలో సొంత పార్టీ వర్గాలే ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు అవిశ్వాస తీర్మానంపై వినతులు సైతం అందజేశారు. ఈ నేపథ్యంలో ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాన సమావేశాన్ని ఆర్మూర్ ఆర్డీవో వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహాన్ కలెక్టర్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు. అయితే ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పై నిర్వహించిన అవిశ్వాస తీర్మానం సమావేశానికి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఎక్స్ అఫీషియో మెంబర్ గా హాజరయ్యారు. అదేవిధంగా భారత రాష్ట్ర సమితి పార్టీ కౌన్సిలర్లను, ఆర్మూర్ తాజా మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి సోదరుడు ఆశన్నగారి రాజేశ్వర్ రెడ్డినీ ఓ ప్రైవేటు బస్సులో మున్సిపల్ కార్యాలయానికి తీసుకొచ్చారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్న, కౌన్సిలర్లు పుతిలి బేగం, ఖాందేష్ సంగీత, ఎనుగంటి వరలక్ష్మి, బండారి ప్రసాద్, ఇట్టెడి నర్సరెడ్డి, మేడిదాల సంగీత, కోన పత్రిక విత, కోలు గంగామోహన్, సుంకరి ఈశ్వరి, ఆయేషా శిరిన్, వన్నెల్ దేవి లావణ్య, అల్జాపూర్ రేవతి, నాజ్మీన్ సుల్తానా, బారడి రమేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నుంచి టిఆర్ఎస్ లో చేరిన మహమ్మద్ హుస్సేన్, ఎంఐఎం పార్టీకి చెందిన హర్షది బేగం, స్వతంత్రులైన వనం శేఖర్, ఆకుల రాములు ఆయా కార్లలో వచ్చి ఇతర పార్టీలో చేరిన గాండ్ల లక్ష్మి వెళ్లారు. అదేవిధంగా బిజెపి పార్టీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు పాలెపు లత, ఆకుల సంగీత, జీ.వీ. నరసింహారెడ్డి మరో కారులో వచ్చి మున్సిపల్ సమావేశానికి హాజరయ్యారు. అయితే గత ఏడాది డిసెంబర్ 12న ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ పర్సన్ పండితు వినీతపై మున్సిపల్ కౌన్సిలర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం గురువారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన విశ్వస తీర్మానం సమావేశంతో ఉత్కంఠకు తెరపడింది. చైర్ పర్సన్ పండిత్ వినీత, ఆమె మద్దతుదారులు మున్సిపల్ అవిశ్వాస తీర్మాన సమావేశానికి మాత్రం హాజరు కాకపోవడం కోస మెరుపు. ఇదిలా ఉండగా టిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, ఇద్దరు స్వతంత్ర కౌన్సిలర్లు బిజెపి కౌన్సిలర్లు మొత్తం 24 మంది, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తో మొత్తం 25 మంది సభ్యులు ఉండటంతో అవిశ్వాసం నెగ్గినట్లు ఆర్డిఓ వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహాన్ ప్రకటించారు. ఆర్మూర్ మున్సిపల్ కు చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ మున్సిపల్ చైర్ పర్సన్ కు సొంత పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లే ఊహించని షాక్ ఇచ్చిన పరిస్థితిలో ఆర్మూర్ మున్సిపాలిటీలో నెలకొన్నాయి. దీంతో గత నాలుగు సంవత్సరాలుగా ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గా కొనసాగిన పండితు వినీత మున్సిపల్ అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో తన పదవిని కోల్పోయింది. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మాన సమావేశ అధికారులుగా వ్యవహరించిన ఆర్డీవో వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ చౌహాన్ అవిశ్వాస తీర్మానాల వివరాలను జిల్లా కలెక్టర్ కు నివేదిస్తామని, తదుపరి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్మూర్ మున్సిపల్ నూతన చైర్పర్సన్ ఎన్నికకు తేదీని ప్రకటిస్తామన్నారు. అయితే ఈ అవిశ్వాస తీర్మాన సమావేశానికి ఎక్స్ అఫీషియో సభ్యునిగా హాజరైన ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహాన్ శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేశారు.

# పవర్‌ఫుల్ పోలీసాఫీసర్ పాత్రలో కాజల్



స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'సత్యభామ'. ఇందులో కాజల్ అగర్వాల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్కా సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్‌ప్లే అందించారు. సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి తాజాగా మేకర్స్ అప్డేట్ ఇచ్చారు. నవంబర్, డిసెంబర్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుందీ సినిమా. ఈ సినిమాకు సంబంధించిన భారీ షెడ్యూల్‌ను కంప్లీట్ చేసినట్లుగా మేకర్స్ తెలిపారు. 35 రోజుల పాటు సాగిన ఈ షెడ్యూల్‌తో సినిమా చిత్రీకరణ 90శాతం పూర్తయ్యింది. ఈ షెడ్యూల్‌లో హ్యూజ్ యాక్షన్ సీన్స్‌ను కాజల్ అగర్వాల్‌పై ÷ట్ మాస్టర్ సుబ్బు చిత్రీకరించినట్లుగా మేకర్స్ ప్రకటించారు. కాజల్ గతంలో ఎప్పుడూ కనిపించని యాక్షన్ మోడ్‌లో ఈ 'సత్యభామ'లో కనిపించబోతోంది. కాజల్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఎంతో శ్రమించి ఈ యాక్షన్ సీక్వెన్సులు కంప్లీట్ చేసిందని.. సినిమాలో ఈ పోరాట ఘట్టాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని టీమ్ నమ్ముతోంది. ఇక ఈ సినిమా బ్యాలెన్స్ షూటింగ్ కంప్లీట్ చేసి త్వరలోనే ప్రమోషన్స్‌ను, అలాగే విడుదల తేదీని ప్రకటిస్తామని నిర్మాతలు తెలిపారు.

# హనుమాన్ ప్రీ రిలీజ్ వేడుకులకు

# అంజనీపుత్రుడు




జాంబిరెడ్డి ఫేమ్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'హనుమాన్' భారతీయ ఇతిహాసాల్లోని హనుమంతుని కథ స్ఫూర్తితో ఇండియన్ తొలి ఒరిజినల్ సూపర్‌హీరో మూవీగా ఈ చిత్రం రానుంది. తేజ సజ్జా ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. కె.నిరంజన్ రెడ్డి నిర్మాత. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది.

ఇక తెలుగు, తమిళంతో పాటు దాదాపు 12 భాషల్లో ఈ సినిమాను గ్రాండ్ లెవల్లో రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో టాలీవుడ్‌లో పెద్ద ఎత్తున ప్రీ రిలీజ్ వేడుకను లాన్ చేశారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన టీజర్, ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌లకు ఊహించని స్థాయిలో రెస్పాన్స్ వచ్చింది. దాంతో ప్రీ రిలీజ్ వేడుకను కూడా అదే స్థాయిలో ప్లాన్ చేస్తున్నారు

మేకర్స్. దానికోసం హైదరాబాద్ మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ హాల్‌ను ఎంచుకున్నారు. ఈ నెల7న మెగా ప్రీ-రిలీజ్ ఉత్సవ్ పేరిట ఈ వేడుక జరుగనుండగా.. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా రాబోతున్నాడు. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియాలో అధికారికంగా వెల్లడిస్తూ.. కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు.

# రవితేజ ఈగిల్ విడుదల

# వాయిదా పడిందా?

మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా చిత్రం ఈగల్ సంక్రాంతి బరినుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. కార్తీక్ ఘట్టమనేని ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఈ మూవీలో అనుపమపరమేశ్వరన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. కావ్య థాపర్ మరో కీలక పాత్రలో నటిస్తోంది. సంక్రాతి కానుకగా ఈ సినిమాను జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ఈ సినిమాకు సంబంధించిన లేటెస్ట్ అప్‌డేట్‌ల కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈగల్ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఈగల్ సినిమాకు సెన్సార్ బోర్డ్ యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. ఇక ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ ఒక్క కట్ కూడా చెప్పకపోవడం విశేషం. అయితే ఈ సినిమా వాయిదా పడనున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఈ విషయమే సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇప్పటికే సంక్రాంతికి బాక్సాఫీసు వద్ద మహేష్ బాబు 'గుంటూరు కారం', వెంకటేష్ 'సైంధవ్' సినిమాలు థియేటర్‌లు బుక్ చేసుకోగా.. ఉన్న కొన్ని థియేటర్‌లను 'హనుమాన్' దక్కించుకున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఈగల్ విడుదల అవ్వడం ఆ మూవీకి పెద్ద మైనస్ అవుతుందని.. దీనిని వాయిదా వేసుకోవడమే బెటర్ అని నిర్ణయించినట్లు చెపుతున్నారు.